## సూరయె యూనుస్ 10. మక్కీ. రుకూ-11 ఆయతెఁ-109

బిస్మిల్లా-హి్రహ్మా-ని్రహీమ్

1. అలిఫ్-లామ్-రా-తిల్క-ఆయా-తుల్-కితాబిల్-హకీమ్.
2. అకాన-లిన్నాసి-అజ-బన్-అన్ఔ-హైనా-ఇలా-రజు-లిమ్-మిన్-హుమ్-అన్-అన్జి-రిన్నాస-వబష్షిరిల్-లజీన-ఆమనూ-అన్న-లహుమ్-ఖదమ-సిద్-ఖిన్-ఇన్ద-రబ్బిహిమ్-ఖాలల్-కాఫిరూన-ఇన్న-హాజా-ల-సాహిరుమ్-ముబీన్. 3.ఇన్న-రబ్బ-కుము-ల్లా-హుల్-లజీ-ఖల-ఖస్-సమా-వాతి-వల్-అర్జ-ఫీ-సిత్తతి-అయ్యామిన్-సుమ్మస్-తవా-అలల్-అర్షి-యు-దబ్బి-రుల్-అమ్ర. మామిన్-షఫీ-ఇన్-ఇల్లా-మిమ్-బఅ్ది-ఇజ్-నిహీ-జాలి-కుముల్లాహు-రబ్బు-కుమ్-ఫఅ్-బుదూహు-అఫలా-తజక్క-రూన్ 4. ఇలైహి-మర్-జిఉ-కుమ్-జమీఅన్-వఅ్-దల్లాహి-హఖ్-ఖన్-ఇన్నహూ-యబ్-దఉల్-ఖల్-ఖ-సుమ్మ-యు-ఈదుహూ-లియజ్-జియల్-లజీన-ఆమనూ-వ-అమి-లుస్-సాలి-హాతి-బిల్-ఖిస్-తి-వల్ లజీన-కఫరూ-లహుమ్-షరా-బుమ్-మిన్-హమీమిన్-వ-అజా-బున్-అలీ-ముమ్-బిమా-కానూ-యక్ఫురూన్. 5. హువల్-లజీ-జఅలష్-షమ్స-జియాఅన్-వల్-ఖమర-నూరన్-వ-ఖద్దర-హూ-మనా-జిల-లితఅ్-లమూ-అద-దస్-సినీన-వల్-హిసాబ-మా-ఖల-ఖల్లాహు-జాలిక-ఇల్లా-బిల్-హఖ్-ఖి-యుఫస్-సిలుల్-ఆయాతి-లి-ఖౌమిన్-యఅ్ లమూన్
6. ఇన్న-ఫిఖ్-తిలా-ఫిల్-లైలి-వన్-నహారి-వ-మా-ఖల-ఖల్లాహు-ఫిస్-సమావాతి-వల్-అర్జి-ల-ఆయాతిల్-లి-ఖౌమిన్-యత్-తఖూన్.

يعتذرون ١١ — ٢٠٩ — يونس ١٠

سُورَةُ يُونُسَ مَكِّيَّةٌ وَهِيَ مِائَةٌ وَتِسْعُ اٰيَاتٍ وَاَحَدَ عَشَرَ رُكُوعًا

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

الٓرٰ تِلْكَ اٰيٰتُ الْكِتٰبِ الْحَكِيْمِ ﴿١﴾ اَكَانَ لِلنَّاسِ عَجَبًا اَنْ اَوْحَيْنَا
اِلٰى رَجُلٍ مِّنْهُمْ اَنْ اَنْذِرِ النَّاسَ وَبَشِّرِ الَّذِيْنَ اٰمَنُوْٓا اَنَّ لَهُمْ
قَدَمَ صِدْقٍ عِنْدَ رَبِّهِمْ قَالَ الْكٰفِرُوْنَ اِنَّ هٰذَا لَسٰحِرٌ مُّبِيْنٌ ﴿٢﴾
اِنَّ رَبَّكُمُ اللّٰهُ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ فِيْ سِتَّةِ اَيَّامٍ
ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ يُدَبِّرُ الْاَمْرَ مَا مِنْ شَفِيْعٍ اِلَّا مِنْ
بَعْدِ اِذْنِهٖ ذٰلِكُمُ اللّٰهُ رَبُّكُمْ فَاعْبُدُوْهُ اَفَلَا تَذَكَّرُوْنَ ﴿٣﴾ اِلَيْهِ
مَرْجِعُكُمْ جَمِيْعًا وَعْدَ اللّٰهِ حَقًّا اِنَّهٗ يَبْدَؤُا الْخَلْقَ ثُمَّ يُعِيْدُهٗ
لِيَجْزِيَ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ بِالْقِسْطِ وَالَّذِيْنَ كَفَرُوْا
لَهُمْ شَرَابٌ مِّنْ حَمِيْمٍ وَّعَذَابٌ اَلِيْمٌ بِمَا كَانُوْا يَكْفُرُوْنَ ﴿٤﴾
هُوَ الَّذِيْ جَعَلَ الشَّمْسَ ضِيَآءً وَّالْقَمَرَ نُوْرًا وَّقَدَّرَهٗ مَنَازِلَ
لِتَعْلَمُوْا عَدَدَ السِّنِيْنَ وَالْحِسَابَ مَا خَلَقَ اللّٰهُ ذٰلِكَ اِلَّا بِالْحَقِّ
يُفَصِّلُ الْاٰيٰتِ لِقَوْمٍ يَّعْلَمُوْنَ ﴿٥﴾ اِنَّ فِي اخْتِلَافِ الَّيْلِ وَالنَّهَارِ
وَمَا خَلَقَ اللّٰهُ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّتَّقُوْنَ ﴿٦﴾

منزل ٣

### సూరయె యూనుస్ 10. మక్కీ 109 ఆయత్‌లు

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడయిన అల్లాహ్ పేరుతో

1. అలిఫ్‌లామ్‌రా. ఇవి స్థిరమైన గ్రంథము యొక్క వాక్యములు. 2. ప్రజలకు భయబోధ చేయుము అనియు విశ్వాసులకు వారి ప్రభువు నొద్ద ఉన్నత పదవి గలదను సంతోషవార్త వినిపింపుము అనియు వారిలోని ఒక మానవునకు మేము సందేశము పంపినందులకు ప్రజలకు ఆశ్చర్యమైనదా? "నిశ్చయముగ ఈతఁడు స్పష్టమైన జాలవిద్య గలవాఁడు" అని అవిశ్వాసులు పలుకసాగిరి. 3. అకాశములను భూమిని ఆఱు దినములలో సృష్టించి సింహాసనము (అర్షు)పై స్థిరపడి (సృష్టి) కార్యములను నెఱవేర్చునట్టి దేవుఁడే మీ ప్రభువు. ఆతని సెలవులేనిది ఎవరును సిఫారసు చేయలేరు. ఆ దేవుఁడే మీ ప్రభువు. కావున ఆతనినే మీరు పూజింపుఁడు. ఏల మీరు గ్రహింపరు? 4. మీరందఱును ఆతని యొద్దకే మరలవలసి యున్నది. దేవుని వాగ్దానము వాస్తవమైనది. మొదటిసారి ఆతఁడే పుట్టించుచున్నాఁడు. ఆ పిదప విశ్వసించి న్యాయముగ సత్కార్యములు చేసిన వారికి ప్రతిఫల మొసంగుటకు మరల రెండవసారి లేపును. అవిశ్వాసులైన వారికి వారి యవిశ్వాసమునకు ఫలముగ సలసలక్రాఁగునీళ్లు త్రాగుటయు, దుఃఖకరమైన బాధయుఁ గలదు. 5. ఆతఁడే సూర్యుని ప్రకాశమానముగాను, చంద్రుని కాంతిమంతునిగను చేసెను. మీరు సంవత్సరముల సంఖ్యను, లెక్కను తెలిసికొనుటకు చంద్రునికి స్థానములు నియమించెను. దేవుఁడు ఇదంతయు మిక్కిలి వివేచనముతోనే పుట్టించెను. తెలివిగలవారికి దేవుఁడు సూచనలను వివరించుచున్నాఁడు. 6. నిశ్చయముగ, రేయింబవళ్లు ఒకటి వెనుక నొకటిగ వచ్చి పోవుటలోను భూమ్యాకాశములలో దేవుఁడు సృష్టించిన ప్రతి దానియందును, భయపడునట్టి జనులకు సూచనలున్నవి.

7. ఇన్నల్-లజీన-లాయర్-జూన-లిఖాఅనా-వరజూ-బిల్-
హేయా-తిద్-దున్యా-వత్-మ-అన్నొ-బిహా-వల్-లజీన-
హుమ్-తేన్-ఆయాతినా-గాఫిలూన్. 8. ఉలా-ఇక-మా-
వాహు-మున్-నారు-బిమా-కానూ-యక్-సిబూన్. 9.
ఇన్నల్-లజీన-ఆమనూ-వ-తెమి-లుస్-సాలి-హాతి-
యహ్-దీహిమ్-రబ్బు-హుమ్-బి-ఈ-మాని-హిమ్-తజ్రీ-
మిన్-తహ్-తిహి-ముల్-అన్-హారు-ఫీ-జన్నా-తిన్-నఈమ్.
10. దత్-వాహుమ్-ఫీహా-సుబ్-హాన-కల్లా-హుమ్మ-వ-త-
హియ్యా-తు-హుమ్-ఫీహా-సలామున్-వ-ఆఖిరు-దత్-
వాహుమ్-అనిల్-హేమ్దు-లిల్లాహి-రబ్బిల్-ఆల-మీన్. 11.
వలౌ-యు-అజ్జి-లుల్లాహు-లిన్నా-సిష్-షర్రస్-తిత్-
జాలహుమ్-బిల్-ఖైరి-లఖు జియం-ఇలైహిమ్-
అజలుహుమ్-ఫ నజేరుల్-లజీన-లాయర్జూన-లిఖాఅనా-
ఫీ-తుగ్-యానిహిమ్-యత్-మహూన్. 12. వ-ఇజా-
మస్సల్-ఇన్-సానజ్-జుర్రు-ద-ఆనా-లి-జమ్-బిహీ ఔ-
ఖాఇ-దన్-ఔ-ఖాఇ-మన్-ఫ-లమ్మా-కషఫ్-నా-అన్‌హు-
జుర్రహూ-మర్ర-కఅల్-లమ్-యద్-ఉనా-ఇలా జుర్రిమ్-
మస్సహూ-కజాలిక-జూయ్యిన-లిల్-ముస్-రిఫీన-
మాకానూ-యత్-మలూన్. 13. వల-ఖద్-అహ్-లక్నల్-
ఖురూన-మిన్-ఖబ్లికుమ్-లమ్మా-జెల-మూ-వ-జాఅత్-
హుమ్-రుసులుహుమ్-బిల్-బయ్యినాతి-వ-మా-కానూ-
లియూ-మినూ. కజాలిక-నజ్-జెల్-ఖౌమల్-ముజ్-
రిమీన్. 14. సుమ్మ-జఅల్నా-కుమ్-ఖలా-ఇఫ-ఫిల్-
అర్జి-మిమ్-బత్‌ధిహిమ్-లి-నన్-జుర-కైఫ-తత్-
మలూన్.

يونس ١٠ ٢١٠ يعتذرون ١١

اِنَّ الَّذِيْنَ لَا يَرْجُوْنَ لِقَآءَنَا وَرَضُوْا بِالْحَيٰوةِ الدُّنْيَا
وَاطْمَاَنُّوْا بِهَا وَالَّذِيْنَ هُمْ عَنْ اٰيٰتِنَا غٰفِلُوْنَ ۝٧ اُولٰٓئِكَ
مَاْوٰىهُمُ النَّارُ بِمَا كَانُوْا يَكْسِبُوْنَ ۝٨ اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا وَ
عَمِلُوا الصّٰلِحٰتِ يَهْدِيْهِمْ رَبُّهُمْ بِاِيْمَانِهِمْ ۚ تَجْرِيْ مِنْ تَحْتِهِمُ
الْاَنْهٰرُ فِيْ جَنّٰتِ النَّعِيْمِ ۝٩ دَعْوٰىهُمْ فِيْهَا سُبْحٰنَكَ اللّٰهُمَّ وَ
تَحِيَّتُهُمْ فِيْهَا سَلٰمٌ ۚ وَاٰخِرُ دَعْوٰىهُمْ اَنِ الْحَمْدُ لِلّٰهِ رَبِّ
الْعٰلَمِيْنَ ۝١٠ ع وَلَوْ يُعَجِّلُ اللّٰهُ لِلنَّاسِ الشَّرَّ اسْتِعْجَالَهُمْ بِالْخَيْرِ
لَقُضِيَ اِلَيْهِمْ اَجَلُهُمْ ؕ فَنَذَرُ الَّذِيْنَ لَا يَرْجُوْنَ لِقَآءَنَا فِيْ
طُغْيَانِهِمْ يَعْمَهُوْنَ ۝١١ وَاِذَا مَسَّ الْاِنْسَانَ الضُّرُّ دَعَانَا
لِجَنْۢبِهٖٓ اَوْ قَاعِدًا اَوْ قَآئِمًا ۚ فَلَمَّا كَشَفْنَا عَنْهُ ضُرَّهٗ مَرَّ
كَاَنْ لَّمْ يَدْعُنَآ اِلٰى ضُرٍّ مَّسَّهٗ ؕ كَذٰلِكَ زُيِّنَ لِلْمُسْرِفِيْنَ
مَا كَانُوْا يَعْمَلُوْنَ ۝١٢ وَلَقَدْ اَهْلَكْنَا الْقُرُوْنَ مِنْ قَبْلِكُمْ
لَمَّا ظَلَمُوْا ۙ وَجَآءَتْهُمْ رُسُلُهُمْ بِالْبَيِّنٰتِ وَمَا كَانُوْا
لِيُؤْمِنُوْا ؕ كَذٰلِكَ نَجْزِي الْقَوْمَ الْمُجْرِمِيْنَ ۝١٣ ثُمَّ جَعَلْنٰكُمْ
خَلٰٓئِفَ فِي الْاَرْضِ مِنْۢ بَعْدِهِمْ لِنَنْظُرَ كَيْفَ تَعْمَلُوْنَ ۝١٤

منزل ٣

7. 8. ఎవరు మా దర్శనమును ఆశింపక యిహలోక జీవితమునకే సంతసించి దానితోనే తృప్తినొంది మా
సూచనల(గూర్చి అజాగ్రత్తగ నున్నారో అట్టి వారికి వారి కర్మల ఫలితము నరక నివాసము. 9. నిశ్చయముగ విశ్వసించి
సత్కార్యములు చేసిన వారికి వారి విశ్వాసము వలన దేవు(డు సన్మార్గము చూపును. సౌఖ్యములు గల స్వర్గ
వనములందు వారి క్రిందుగ కాలువలు ప్రవహించును. 10. అందు వారు 'ఓ దేవా! నీవు పరమ పవిత్రు(డవు'అని
ప్రార్థింతురు. అందు వారు ఒకరినొకరు దర్శించునపుడు సలామ్ అని దీవించుకొందురు. సర్వలోకములకు పోషకు(డగు
దేవునికే సర్వస్తోత్రములని వారి ప్రార్థన ముగియును. 11. ప్రజలు తమకు మేలు శీఘ్రముగ కలుగవలెనని కోరునట్లు
దేవు(డు వారికి కీడు శీఘ్రముగ పంపినచో వారి యాయువు తీఱిపోయి యుండును. కావున మా దర్శనము లభించునను
ఆశలేనివారు తమ దుర్మార్గముననే దేవులాడునట్లుగ వారిని వదలి పెట్టుచున్నాము. 12. మానవునకు కష్టము గలిగినచో
అత(డు పరుండియో కూర్చుండియో నిలుచుండియో మమ్మువే(డును. ఆ పిదప మేము వాని కష్టము తొల(గించినచో
వా(డు తనకు గలిగిన కష్టమునకు మమ్ము వే(డక యున్నట్లు వెళ్లిపోవును. అట్లు నియమములు అతిక్రమించి పోవు
వారికి తాము చేయు కర్మలు తమకు ఇష్టములుగా నుండును. 13. మీ పూర్వులు అన్యాయములు చేయ(గా
మేము వారిని నశింప(జేసితిమి. స్పష్టమైన సూచనలు దీసికొని వారి యొద్దకు వారి ప్రవక్తలు వచ్చి యుండిరి. వారు
విశ్వసింపనే లేదు. ఇటులే పాపులను మేము శిక్షించుచున్నాము. 14. ఆ పిదప మీరెట్లు కార్యములు చేయుదురో
చూడవలెనని వారి పిమ్మట వారికి బదులుగ మిమ్ము భువిలో నియమించితిమి.

15. వ-ఇజా-తుత్‌లా-తలైహిమ్-ఆయాతునా-బయ్యి-
నాతిన్-ఖాలల్-లజీన-లా-యర్-జూన-లిఖా-అనా-తి-బి-
ఖుర్-ఆనిన్-గైరి-హాజా-ఔ-బద్దిల్-హు-ఖుల్-మా-
యకూను-లీ-అన్-ఉబద్-దిలహూ-మిన్-తిల్-ఖాఇ-
నఫ్‌సీ-ఇన్-అత్-తబిఉ-ఇల్లా-మా-యూహా-ఇలయ్యా-
ఇన్నీ-అఖాఫు-ఇన్-అసైతు-రబ్బీ-అజా-బ-యౌమిన్-
అజీమ్. 16. ఖుల్-లౌ-షా-అల్లాహు-మాతలౌ-తుహూ-
అలైకుమ్-వలా-అద్రాకుమ్-బిహీ-ఫ-ఖద్-లబిస్తు-ఫీ-
కుమ్-ఉము-రమ్-మిన్-ఖబ్-లిహీ. అఫలా-తఅ్-ఖిలూన్.
17. ఫమన్-అజ్-లము-మిమ్-మనిఫ్-తరా-అలల్లాహి-
కజిబన్-ఔ-కజ్-జబ-బి-ఆయా-తిహీ-ఇన్నహూ-లా-
యుఫ్-లి-హుల్-ముజ్రిమూన్. 18. వ యఅ్-బుదూన-
మిన్-దూనిల్లా-హి-మా-లాయదుర్రు-హుమ్-వలా-
యన్‌ఫఉ-హుమ్-వ-యఖూ-లూన-హాఉ-లాఇ-షుఫ-అ-
ఉనా-ఇన్దల్లాహి-ఖుల్-అతు-నబ్బి-ఊనల్లాహ-బిమా-లా-
యఅ్‌లము-ఫిస్-సమావాతి-వలా-ఫిల్-అర్‌జి. సుబ్‌హాన-
హూ-వ-త-ఆలా-అమ్మా-యుష్‌రికూన్. 19. వ-మాకానన్-
నాసు-ఇల్లా-ఉమ్మతన్-వాహి-దతన్-ఫఖ్-తలఫూ-వలౌ-
లా-కలి-మతున్-సబ-ఖత్-మిర్-రబ్బిక-ల-ఖుజియ-బైన-
హుమ్-ఫీమా-ఫీహి-యఖ్-తలిఫూన్. 20. వయ-ఖూలూన-
లౌ-లా-ఉన్-జిల-అలైహి-ఆయతుమ్-మిర్-రబ్బిహీ.
ఫఖుల్-ఇన్నమల్-గైబు-లిల్లాహి-ఫన్-తజిరూ-ఇన్నీ-
మఅ-కుమ్-మినల్-మున్-తజిరీన్.



وَإِذَا تُتْلَىٰ عَلَيْهِمْ آيَاتُنَا بَيِّنَاتٍ ۙ قَالَ الَّذِينَ لَا يَرْجُونَ
لِقَاءَنَا ائْتِ بِقُرْآنٍ غَيْرِ هَٰذَا أَوْ بَدِّلْهُ ۚ قُلْ مَا يَكُونُ لِي
أَنْ أُبَدِّلَهُ مِنْ تِلْقَاءِ نَفْسِي ۖ إِنْ أَتَّبِعُ إِلَّا مَا يُوحَىٰ إِلَيَّ ۖ
إِنِّي أَخَافُ إِنْ عَصَيْتُ رَبِّي عَذَابَ يَوْمٍ عَظِيمٍ ﴿١٥﴾ قُلْ
لَوْ شَاءَ اللَّهُ مَا تَلَوْتُهُ عَلَيْكُمْ وَلَا أَدْرَاكُمْ بِهِ ۖ فَقَدْ لَبِثْتُ
فِيكُمْ عُمُرًا مِنْ قَبْلِهِ ۚ أَفَلَا تَعْقِلُونَ ﴿١٦﴾ فَمَنْ أَظْلَمُ مِمَّنِ
افْتَرَىٰ عَلَى اللَّهِ كَذِبًا أَوْ كَذَّبَ بِآيَاتِهِ ۚ إِنَّهُ لَا يُفْلِحُ
الْمُجْرِمُونَ ﴿١٧﴾ وَيَعْبُدُونَ مِنْ دُونِ اللَّهِ مَا لَا يَضُرُّهُمْ
وَلَا يَنْفَعُهُمْ وَيَقُولُونَ هَٰؤُلَاءِ شُفَعَاؤُنَا عِنْدَ اللَّهِ ۚ قُلْ
أَتُنَبِّئُونَ اللَّهَ بِمَا لَا يَعْلَمُ فِي السَّمَاوَاتِ وَلَا فِي الْأَرْضِ ۚ
سُبْحَانَهُ وَتَعَالَىٰ عَمَّا يُشْرِكُونَ ﴿١٨﴾ وَمَا كَانَ النَّاسُ
إِلَّا أُمَّةً وَاحِدَةً فَاخْتَلَفُوا ۚ وَلَوْلَا كَلِمَةٌ سَبَقَتْ مِنْ
رَبِّكَ لَقُضِيَ بَيْنَهُمْ فِيمَا فِيهِ يَخْتَلِفُونَ ﴿١٩﴾ وَيَقُولُونَ
لَوْلَا أُنْزِلَ عَلَيْهِ آيَةٌ مِنْ رَبِّهِ ۖ فَقُلْ إِنَّمَا
الْغَيْبُ لِلَّهِ فَانْتَظِرُوا إِنِّي مَعَكُمْ مِنَ الْمُنْتَظِرِينَ ﴿٢٠﴾ ع



15. స్పష్టమైన వాక్యములు వారియెదుట చదువఁబడునపుడు మాదర్శనమును ఆశింపనివారు "ఇది తప్ప వేఱు ఖురాను దీసికొని రమ్ము. లేదా దానిని మార్చి వేయుము" అని పలుకుదురు. "స్వయముగా నేను దీనిని మార్పఁజాలను. నా యొద్దకు వచ్చు దేవుని సందేశమును మాత్రము నేను అనుసరించుచున్నాను. నేను నా ప్రభువు సెలవును అతిక్రమించినచో గొప్ప దినమునందలి శిక్షగలుగునని నేను భయపడుచున్నాను" అని ఓ ప్రవక్తా! పలుకుము. 16. "దేవుఁడు కోరినచో నేను మీయెదుట దీనిని చదివియుండను. మఱియు దేవుఁడు దీనిని మీకు తెలిపియుండఁడు. ఎందుకన దీనికి పూర్వము నేను మీతో పాటు నా వయస్సును గడపితిని, ఏమి మీరు యోచింపరా!" అని ఓ ప్రవక్తా! పలుకుము. 17. దేవునిపై అసత్యములు కల్పించినవానికంటెను దేవుని వాక్యములను తిరస్కరించిన వాని కంటెను ఎక్కువ దుర్మార్గుఁడెవఁడు! నిశ్చయముగ పాపులు మోక్షము పొందరు. 18. వారు దేవుని వదలి తమకు నష్టమును లాభమును చేయఁజాలని వానిని పూజించుచున్నారు. దేవుని సన్నిధానమున ఇవి మాకు సిఫారసు చేయునవి అని పలుకుచున్నారు. ఏమి ఆకాశములలోను భూమిలోను దేవునికిఁ దెలియని దానిని మీరు ఆతనికిఁ దెలుపుచున్నారా! ఆతఁడు పరమపవిత్రుఁడు. వారు సాటి కల్పించునట్టి వానికంటె ఆతఁడు మిక్కిలి అధికుఁడు అని ఓ ప్రవక్తా! పలుకుము. 19. మనుష్యులందఱును ఒకే మతము వారలుగా నుండిరి. పిదప వారు వేఱువేఱుగ చీలిపోయిరి. ముందుగానే నీ ప్రభువు నుండి మాట అయి యుండనిచో దేని విషయమున వారు కలహించుచున్నారో అది తీర్పు అయి యుండును. 20. వారు "ఆతని ప్రభువు వలన ఆతనికి సూచన యెందుకు లభింపలేదు" అని పలుకుదురు. అగోచరమైన విషయము దేవునికే తెలియును. మీరు వేచియుండుఁడు. నేను కూడ మీతోఁబాటు వేచియుందును" అని ఓ ప్రవక్తా! పలుకుము.

21. వ-ఇజా-అజఖ్-నన్-నాస-రహ్-మతమ్-మిమ్-బఅ్‌ది-జర్రాఅ-మస్-సత్-హుమ్-ఇజా-లహుమ్-మక్రున్-ఫీ-ఆయాతినా-ఖులిల్-లాహు-అస్‌రఉ-మక్రన్. ఇన్న-రుసులనా-యక్-తుబూన-మా-తమ్-కురూన్. 22. హువల్-లజీ-యుసయ్యి-రుకుమ్-ఫిల్-బర్రి-వల్-బహ్‌రి-హత్తా-ఇజా-కున్తుమ్-ఫిల్-ఫుల్‌కి-వజరైన-బిహిమ్-బి-రీహిన్ తయ్యి-బతిన్-వ-ఫరిహూ-బిహా-జా-అత్-హా-రీహున్-ఆసి-ఫున్-వ-జాఅ-హుముల్-మౌజు-మిన్-కుల్లి-మకానిన్-వ-జన్నూ-అన్న-హుమ్-ఉహీత-బిహిమ్-దఅ-వుల్లాహ-ముఖ్-లిసీన-లహుద్-దీన-లఇన్-అన్-జైతనా-మిన్-హాజిహీ-ల-నకూ-నన్న-మినష్-షాకిరీన్. 23. ఫలమ్మా-అన్-జా-హుమ్-ఇజాహుమ్-యబ్-గూన-ఫిల్-అర్‌జి-బిగైరిల్-హఖ్ఖి. యాఅయ్యు-హన్నాసు-ఇన్నమా-బగ్-యుకుమ్-అలా-అన్-ఫుసి-కుమ్-మతా-అల్-హయా-తిద్-దున్యా-సుమ్మ-ఇలైనా-మర్-జిఉకుమ్-ఫ-ను-నబ్బి-ఉకుమ్-బిమా-కున్తుమ్-తఅ్-మలూన్. 24. ఇన్న-మా-మస-లుల్-హయా-తిద్-దున్యా-క-మాఇన్-అన్-జల్నా హు-మినస్-సమా ఇ-ఫఖ్-తలత-బిహీ-నబాతుల్-అర్‌జి మిమ్-మా-యాకులున్నాసు-వల్-అన్‌ఆము-హత్తా-ఇజా అఖజతిల్-అర్‌జు-జుఖ్-రుఫహా-వజ్-జయ్యనత్-వ-జన్న-అహ్-లుహా-అన్న-హుమ్-ఖాదిరూన-అలైహా-అతాహా-అమ్‌రునా-లై-లన్-ఔ-నహా-రన్-ఫ-జ-అల్నాహా-హ-సీదన్-కఅల్-లమ్-తగ్‌న-బిల్-అమ్‌సి-కజాలిక-నుఫస్-సిలుల్-ఆయాతి-లి-ఖౌమిన్-యత-ఫక్క-రూన్. 25. వల్లాహు-యద్-ఊ-ఇలా-దారిస్-సలామి-వ-యహ్‌దీ-మన్- యషాఉ-ఇలా-సిరాతిమ్-ముస్తఖీమ్.

يعتذرون ١١ ٢١٢ يونس ١٠

وَإِذَآ أَذَقْنَا ٱلنَّاسَ رَحْمَةً مِّنۢ بَعْدِ ضَرَّآءَ مَسَّتْهُمْ إِذَا لَهُم مَّكْرٌ
فِىٓ ءَايَاتِنَا ۚ قُلِ ٱللَّهُ أَسْرَعُ مَكْرًا ۚ إِنَّ رُسُلَنَا يَكْتُبُونَ مَا تَمْكُرُونَ ﴿٢١﴾
هُوَ ٱلَّذِى يُسَيِّرُكُمْ فِى ٱلْبَرِّ وَٱلْبَحْرِ ۖ حَتَّىٰٓ إِذَا كُنتُمْ فِى ٱلْفُلْكِ وَ
جَرَيْنَ بِهِم بِرِيحٍ طَيِّبَةٍ وَفَرِحُوا۟ بِهَا جَآءَتْهَا رِيحٌ عَاصِفٌ
وَجَآءَهُمُ ٱلْمَوْجُ مِن كُلِّ مَكَانٍ وَظَنُّوٓا۟ أَنَّهُمْ أُحِيطَ بِهِمْ ۙ دَعَوُا۟
ٱللَّهَ مُخْلِصِينَ لَهُ ٱلدِّينَ لَئِنْ أَنجَيْتَنَا مِنْ هَٰذِهِۦ لَنَكُونَنَّ
مِنَ ٱلشَّٰكِرِينَ ﴿٢٢﴾ فَلَمَّآ أَنجَىٰهُمْ إِذَا هُمْ يَبْغُونَ فِى ٱلْأَرْضِ بِغَيْرِ
ٱلْحَقِّ ۗ يَٰٓأَيُّهَا ٱلنَّاسُ إِنَّمَا بَغْيُكُمْ عَلَىٰٓ أَنفُسِكُم ۖ مَّتَٰعَ ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا ۖ
ثُمَّ إِلَيْنَا مَرْجِعُكُمْ فَنُنَبِّئُكُم بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٢٣﴾ إِنَّمَا مَثَلُ
ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا كَمَآءٍ أَنزَلْنَٰهُ مِنَ ٱلسَّمَآءِ فَٱخْتَلَطَ بِهِۦ نَبَاتُ
ٱلْأَرْضِ مِمَّا يَأْكُلُ ٱلنَّاسُ وَٱلْأَنْعَٰمُ حَتَّىٰٓ إِذَآ أَخَذَتِ ٱلْأَرْضُ
زُخْرُفَهَا وَٱزَّيَّنَتْ وَظَنَّ أَهْلُهَآ أَنَّهُمْ قَٰدِرُونَ عَلَيْهَآ أَتَىٰهَآ
أَمْرُنَا لَيْلًا أَوْ نَهَارًا فَجَعَلْنَٰهَا حَصِيدًا كَأَن لَّمْ تَغْنَ
بِٱلْأَمْسِ ۚ كَذَٰلِكَ نُفَصِّلُ ٱلْءَايَٰتِ لِقَوْمٍ يَتَفَكَّرُونَ ﴿٢٤﴾ وَٱللَّهُ
يَدْعُوٓا۟ إِلَىٰ دَارِ ٱلسَّلَٰمِ وَيَهْدِى مَن يَشَآءُ إِلَىٰ صِرَٰطٍ مُّسْتَقِيمٍ ﴿٢٥﴾

منزل ٣

21. జనులకు ఆపద గలిగిన పిదప వారికి మా కరుణను రుచి చూపినపుడు వారు తక్షణమే మా సూచనల విషయమున తంత్రము పన్నుదురు. దేవుడు శీఘ్రముగా తంత్రము చేయు నాతఁడు. మీరు చేయు తంత్రములను మా దూతలు వ్రాయుచున్నారు. అని పలుకుము. 22. అతఁడే మిమ్ము భూమిలోను సముద్రములోను నడుపుచున్నాఁడు. తుదకు మీరు నావలలోఁ గూర్చుండఁగా అవి ప్రజలను మంచి గాలి వలన తీసికొని పోసాగెను. దానివలన ప్రజలు సంతోషపడిరి. అకస్మాత్తుగా ఆ నావలకు తీవ్రమైన ఎదురుగాలి వీచెను. వారిపై ప్రతి దిక్కు నుండి అలలు రాసాగెను. అవి నలుప్రక్కల నుండి వానిని క్రమ్ముకొనెను. అది తెలిసికొని "ఓ దేవా! నీవు ఈ యాపద నుండి మమ్ము రక్షించితివా మేము నిశ్చయముగ కృతజ్ఞుల మగుదుము" అని భయభక్తులతో ప్రార్థింపసాగిరి. 23. ఆ పిదప దేవుఁడు వారిని రక్షింపఁగానే వారు భూమిమీఁద అన్యాయముగా దుర్మార్గములు చేయసాగిరి. ఓ జనులార! వినుఁడు. మీ దుర్మార్గములు మీ యాత్మలకే నష్టకరములు. ఇహలోక జీవనమందే సౌఖ్యములు పొందుఁడు. పిదప మీరు మా యొద్దకే రావలసియున్నది. కావున మేము మీరు చేయుచున్న కర్మలను గూర్చి మీకు తెలుపుదుము. 24. ఇహలోక జీవనము నీటిని పోలియున్నది. మేము దానిని ఆకాశము నుండి కురియించితిమి. దానివలన మానవులకు పశువులకు తినుటకు భూమి నుండి పైరు మెండుగా పండెను. భూమి తన శృంగారమును అందమును వహించెను. భూస్వాములు దీనిపై మాకు అధికారము గలదు. అని తలఁచి యుండిరి. ఆకస్మికముగ రాత్రిపూఁటనో పగటి పూఁటనో మాయాజ్ఞ దానిఁగూర్చి వచ్చెను. ఆ పిదప మేము అది నిన్న లేక యన్నట్లుగ దానిని నిర్మూలించితిమి. ఇట్లు యోచించునట్టి జనులకొఱకు మేము సూచనలను వివరించుచున్నారము. 25. దేవుఁడు శాంతియుతమైన గృహము వైపునకు పిలుచుచున్నాఁడు. తాను కోరిన వారికి సన్మార్గము చూపుచున్నాఁడు.

26. లిల్-లజీన-అహ్-సనుల్-హుస్నా-వ-జీయా-దతున్
వలా-యర్-హఖు-వుజూ-హ-హుమ్-ఖత-రున్-వలా-జిల్ల-
తున్-ఉలా-ఇక-అస్-హాబుల్-జన్నతి-హుమ్-ఫీ హా-
ఖాలిదూన్. 27. వల్-లజీన-కస-బుస్-సయ్యి-ఆతి-
జజాఉ-సయ్యి-అతిమ్-బి-మిస్-లిహా-వతర్-హఖు-హుమ్-
జిల్లతున్. మా-లహుమ్-మినల్లాహి-మిన్-ఆసిమిన్-క-
అన్నమా-ఉగ్-షియత్-వుజూహు-హుమ్-ఖిత-అమ్-
మినల్-లైలి-ముజ్-లిమన్-ఉలా-ఇక-అస్-హాబున్-నారి-
హుమ్-ఫీహా-ఖాలిదూన్. 28. వ-యౌమ-నహ్-షురు-హుమ్-
జమీఅన్-సుమ్మ-నఖూలు-లిల్-లజీన-అష్-రకూ-
మకానకుమ్-అన్-తుమ్-వ-షుర-కాఉకుమ్. ఫ-జేయ్యల్-
నా-బైనహుమ్-వఖాల-షుర-కాఉ-హుమ్-మాకున్-తుమ్-
ఇయ్యానా-తఅ్-బుదూన్. 29. ఫకఫా-బిల్లాహి-షహీ-దమ్-
బైననా-వబైన-కుమ్-ఇన్-కున్నా-అన్-ఇబాదతి-కుమ్-
లగాఫిలీన్-. 30. హునా-లిక-తబ్లూ-కుల్లు-నఫ్-సిమ్-
మా-అస్-లఫత్-వ-రుద్దూ-ఇలల్లాహి-మౌలాహుముల్-
హఖ్ఖి-వ-జల్ల-అన్‌హుమ్-మా-కానూ-యఫ్-తరూన్. 31.
ఖుల్-మన్-యర్-జుఖు-కుమ్-మినస్-సమాఇ-వల్-
అర్జి-అమ్మన్-యమ్-లికుస్-సమ్-అ-వల్-అబ్సార-వ-
మన్-యుఖ్-రిజుల్-హయ్యి-మినల్-మయ్యితి-వ-యుఖ్-
రిజుల్-మయ్యిత-మినల్-హయ్యి-వ-మన్-యుదబ్బి-
రుల్-అమ్ర. ఫస-యఖూలూ-నల్లాహు-ఫ-ఖుల్-అఫ-లా-
తత్త-ఖూన్. 32. ఫజా-లి-కుముల్లాహు-రబ్బు-కుముల్-
హఖ్ఖు-ఫ-మాజా-బఅ్-దల్-హఖ్ఖి-ఇల్-లజ్-జలాలు-
ఫఅన్నా-తుస్-రఫూన్. 33. కజాలిక-హఖ్ఖత్-కలి-మతు-
రబ్బిక-అ-లల్-లజీన-ఫ నఖూ-అన్నహుమ్-లా-
యూమినూన్.

يعتذرون ١١ ٢١٣ يونس ١٠

لِلَّذِينَ أَحْسَنُوا الْحُسْنَىٰ وَزِيَادَةٌ ۖ وَلَا يَرْهَقُ وُجُوهَهُمْ قَتَرٌ وَلَا
ذِلَّةٌ ۚ أُولَٰئِكَ أَصْحَابُ الْجَنَّةِ ۖ هُمْ فِيهَا خَالِدُونَ ﴿٢٦﴾ وَالَّذِينَ كَسَبُوا
السَّيِّئَاتِ جَزَاءُ سَيِّئَةٍ بِمِثْلِهَا وَتَرْهَقُهُمْ ذِلَّةٌ ۖ مَا لَهُمْ مِنَ اللَّهِ
مِنْ عَاصِمٍ ۖ كَأَنَّمَا أُغْشِيَتْ وُجُوهُهُمْ قِطَعًا مِنَ اللَّيْلِ مُظْلِمًا ۚ
أُولَٰئِكَ أَصْحَابُ النَّارِ ۖ هُمْ فِيهَا خَالِدُونَ ﴿٢٧﴾ وَيَوْمَ نَحْشُرُهُمْ
جَمِيعًا ثُمَّ نَقُولُ لِلَّذِينَ أَشْرَكُوا مَكَانَكُمْ أَنْتُمْ وَشُرَكَاؤُكُمْ ۚ
فَزَيَّلْنَا بَيْنَهُمْ ۖ وَقَالَ شُرَكَاؤُهُمْ مَا كُنْتُمْ إِيَّانَا تَعْبُدُونَ ﴿٢٨﴾
فَكَفَىٰ بِاللَّهِ شَهِيدًا بَيْنَنَا وَبَيْنَكُمْ إِنْ كُنَّا عَنْ عِبَادَتِكُمْ
لَغَافِلِينَ ﴿٢٩﴾ هُنَالِكَ تَبْلُو كُلُّ نَفْسٍ مَا أَسْلَفَتْ ۚ وَرُدُّوا إِلَى اللَّهِ
مَوْلَاهُمُ الْحَقِّ ۖ وَضَلَّ عَنْهُمْ مَا كَانُوا يَفْتَرُونَ ﴿٣٠﴾ قُلْ مَنْ
يَرْزُقُكُمْ مِنَ السَّمَاءِ وَالْأَرْضِ أَمَّنْ يَمْلِكُ السَّمْعَ وَالْأَبْصَارَ وَ
مَنْ يُخْرِجُ الْحَيَّ مِنَ الْمَيِّتِ وَيُخْرِجُ الْمَيِّتَ مِنَ الْحَيِّ وَمَنْ يُدَبِّرُ
الْأَمْرَ ۚ فَسَيَقُولُونَ اللَّهُ ۚ فَقُلْ أَفَلَا تَتَّقُونَ ﴿٣١﴾ فَذَٰلِكُمُ اللَّهُ رَبُّكُمُ الْحَقُّ ۖ
فَمَاذَا بَعْدَ الْحَقِّ إِلَّا الضَّلَالُ ۖ فَأَنَّىٰ تُصْرَفُونَ ﴿٣٢﴾ كَذَٰلِكَ
حَقَّتْ كَلِمَتُ رَبِّكَ عَلَى الَّذِينَ فَسَقُوا أَنَّهُمْ لَا يُؤْمِنُونَ ﴿٣٣﴾

النصف ع

منزل ٣

26. సత్కార్యములు చేసిన వారికి మేలుగలదు. మఱియు హెచ్చుగా లభించును. వారి ముఖములు నల్లపడవు. వారికి అవమానము గలుగదు. వారు స్వర్గనివాసులు. అందు వారు సదా యుందురు. 27. పాపకార్యములు చేసిన వారికి పాపమునకుఁ దగినంత ఫలితము లభించును. వారిని అవమానము క్రమ్ముకొనును. దేవుని శిక్షనుండి వారిని రక్షించువాఁ డెవఁడును లేఁడు. చీఁకటి రాత్రి తుంటలచే వారి మొగములు కప్పఁబడినట్లుండును. వారు నరకనివాసులు. అందువారు సదా యుందురు. 28. ఆ దినమున మేము, వారందఱిని చేర్చి దేవునికి సాటి కల్పించిన వారితో "మీరును మీరు సాటి కల్పించుచున్న దైవములును మీ మీ స్థానములలో నిలువఁబడుఁడు" అని పలుకుదుము. ఆ పిదప వారిని వేఱు వేఱుగాఁజేసి వేయుదుము. వారి దైవములు "మీరు మమ్ము పూజింపలేదు. 29. కావున దేవుఁడే మా మధ్యను మీ మధ్యను సాక్షిగ చాలును. నిశ్చయముగ మీ పూజలు మాకు తెలియవు" అని పలుకుదురు. 30 అచ్చట ప్రతి మనుష్యుఁడును తాను ముందుగఁజేసి పంపుకొన్న కర్మలను పరీక్షించుకొనును. వారు తమ సత్యమైన ప్రభువు నొద్దకు మరలుదురు. వారు కల్పించుచున్న అసత్యము లన్నియు వారిని వీడిపోవును. 31. "ఎవఁడు అకాశమునుండియు భూమి నుండియు మీకు ఆహారము నిచ్చువాఁడు? చెవులకును కన్నులకును అధికారి యెవఁడు? నిర్జీవుల నుండి జీవులను, జీవుల నుండి నిర్జీవులను, ఎవఁడు సృష్టించుచున్నాఁడు! ఎవఁడు కార్యములను నెఱవేర్చుచున్నాఁడు?" అని అడుగుము. వారు దేవుఁడే అని పలుకుదురు. అటులైనచో మీ రెందులకు భయపడరు, 32. ఆతఁడే మీ నిజమైన ప్రభువగు దేవుఁడు. సత్యము పిదప, దుర్మార్గము తప్ప వేఱేమియున్నది? కావున మీ రెచ్చటికి మరలి పోవుచున్నారు. అని పలుకుము. 33. అటులే అవిధేయులైన వారు విశ్వసింపరు నీ ప్రభువు వాక్యము నిజమాయెను.

34. ఖుల్-హల్-మిన్-షురకా-ఇకుమ్-మన్-యబ్-దఉల్-ఖల్-ఖ-సుమ్మ-యుఈ-దుహూ-ఖులిల్-లాహు-యబ్‌ద ఉల్-ఖల్‌ఖ-సుమ్మ-యుఈదుహూ-ఫఅన్నా-తూఫకూన్. 35. ఖుల్-హల్-మిన్-షుర-కాఇ-కుమ్-మన్-యహ్‌దీ-ఇలల్-హఖ్‌ఖి-ఖులిల్లాహు-యహ్‌దీ-లిల్-హఖ్‌ఖి-అఫ-మన్-యహ్‌దీ-ఇలల్-హఖ్‌ఖి-అహఖ్‌ఖు-అన్-యుత్-తబఅ-అమ్మల్-లా-యహిద్దీ-ఇల్లా-అన్-యుహ్‌దా-ఫమా-లకుమ్-కైఫ-తహ్-కుమూన్. 36. వ-మా-యత్-తబిఉ-అక్-సరు-హుమ్-ఇల్లా-జన్నన్-ఇన్నజ్-జన్న-లా-యుగ్-నీ-మినల్-హఖ్-ఖి-షై-అన్. ఇన్నల్లాహ-అలీముమ్-బిమా-యఫ్-అలూన్. 37. వ-మా-కాన-హాజల్-ఖుర్ ఆను-అన్-యుఫ్-తరా-మిన్-దూనిల్లాహి-వలా-కిన్-తస్-దీఖల్-లజీ-బైన-యదైహి-వ-తఫ్-సీలల్-కితాబి-లా-రైబ-ఫీహి-మిర్-రబ్బిల్-ఆలమీన్. 38. అమ్-యఖూ-లూ-నఫ్-తరాహు. ఖుల్-ఫాతూ-బి-సూర-తిమ్-మిస్-లిహీ-వద్-ఊ-మనిస్-తత-ఆ-తుమ్-మిన్-దూనిల్లాహి-ఇన్-కున్తుమ్-సాదిఖీన్. 39. బల్-కజ్-జబూ-బిమా-లమ్-యుహీతూ-బి-ఇల్-మిహీ-వలమ్మా-యా-తిహిమ్-తా-వీలుహూ-కజాలిక-కజ్-జబల్-లజీన-మిన్-ఖబ్‌లి-హిమ్-ఫన్-జుర్-కైఫ-కాన-ఆఖి-బతుజ్-జాలిమీన్. 40. వ-మిన్-హుమ్-మన్-యూ-మిను-బిహీ-వ-మిన్-హుమ్-మల్-లా-యూమిను-బిహీ-వ-రబ్బుక-అఅ్‌లము-బిల్-ముఫ్-సిదీన్. 41. వ-ఇన్-కజ్-జబూక-ఫఖుల్-లీ-అమలీ-వ-లకుమ్-అమలు-కుమ్-అన్-తుమ్-బరీ-ఊన-మిమ్మా-అఅ్‌మలు-వ-అనా-బరీఉమ్-మిమ్మా-తఅ్-మలూన్.

يونس ۱۰ ۲۱۴ يعتذرون ۱۱

قُلْ هَلْ مِنْ شُرَكَآئِكُمْ مَّنْ يَّبْدَؤُا الْخَلْقَ ثُمَّ يُعِيْدُهٗ قُلِ اللّٰهُ
يَبْدَؤُا الْخَلْقَ ثُمَّ يُعِيْدُهٗ فَاَنّٰى تُؤْفَكُوْنَ ﴿۳۴﴾ قُلْ هَلْ مِنْ شُرَكَآئِكُمْ
مَّنْ يَّهْدِيْٓ اِلَى الْحَقِّ قُلِ اللّٰهُ يَهْدِيْ لِلْحَقِّ اَفَمَنْ يَّهْدِيْٓ
اِلَى الْحَقِّ اَحَقُّ اَنْ يُّتَّبَعَ اَمَّنْ لَّا يَهِدِّيْٓ اِلَّآ اَنْ يُّهْدٰى فَمَا لَكُمْ
كَيْفَ تَحْكُمُوْنَ ﴿۳۵﴾ وَمَا يَتَّبِعُ اَكْثَرُهُمْ اِلَّا ظَنًّا اِنَّ الظَّنَّ لَا يُغْنِيْ
مِنَ الْحَقِّ شَيْئًا اِنَّ اللّٰهَ عَلِيْمٌۢ بِمَا يَفْعَلُوْنَ ﴿۳۶﴾ وَمَا كَانَ هٰذَا
الْقُرْاٰنُ اَنْ يُّفْتَرٰى مِنْ دُوْنِ اللّٰهِ وَلٰكِنْ تَصْدِيْقَ الَّذِيْ
بَيْنَ يَدَيْهِ وَتَفْصِيْلَ الْكِتٰبِ لَا رَيْبَ فِيْهِ مِنْ رَّبِّ الْعٰلَمِيْنَ ﴿۳۷﴾
اَمْ يَقُوْلُوْنَ افْتَرٰىهُ قُلْ فَاْتُوْا بِسُوْرَةٍ مِّثْلِهٖ وَادْعُوْا مَنِ
اسْتَطَعْتُمْ مِّنْ دُوْنِ اللّٰهِ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ﴿۳۸﴾ بَلْ كَذَّبُوْا
بِمَا لَمْ يُحِيْطُوْا بِعِلْمِهٖ وَلَمَّا يَاْتِهِمْ تَاْوِيْلُهٗ كَذٰلِكَ كَذَّبَ
الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ فَانْظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ الظّٰلِمِيْنَ ﴿۳۹﴾ وَ
مِنْهُمْ مَّنْ يُّؤْمِنُ بِهٖ وَمِنْهُمْ مَّنْ لَّا يُؤْمِنُ بِهٖ وَرَبُّكَ اَعْلَمُ
ع بِالْمُفْسِدِيْنَ ﴿۴۰﴾ وَاِنْ كَذَّبُوْكَ فَقُلْ لِّيْ عَمَلِيْ وَلَكُمْ عَمَلُكُمْ
اَنْتُمْ بَرِيْٓـُٔوْنَ مِمَّآ اَعْمَلُ وَاَنَا بَرِيْٓءٌ مِّمَّا تَعْمَلُوْنَ ﴿۴۱﴾

منزل ۳

34. మీరు దేవునికి సాటిగ కల్పించికొన్న వారలలో నెవఁడైన తొలుత సృష్టినిచేసి మరల దానిని సజీవిగాఁ జేయఁగలఁడా! అని ఓ ప్రవక్త అడుగుము. దేవుఁడు తొలుత సృష్టిని చేసి మరల దానిని సజీవిగాఁ జేయును. కావున మీరెచ్చటికి మరలి పోవుచున్నారు...! అని ఓ ప్రవక్త పలుకుము. 35. మీరు దేవునికి సాటిగఁజేసిన వారలలో నెవఁడైన మీకు సన్మార్గము చూపువాఁడు గలఁడా అని ఓ ప్రవక్త! అడుగుము. దేవుఁడే సన్మార్గము చూపువాఁడు. కావున సన్మార్గము చూపువాని మాట వినవలయునా లేక ఇతరులు తనకు సన్మార్గము చూపనిచో సన్మార్గము పొందలేనివాని మాటలు వినవలయునా! కావున మీకేమైనది? మీరెట్లు న్యాయము చేయుచున్నారు అని పలుకుము. 36. వారిలోని పెక్కురు ఊహలను మాత్రము అనుసరించుచున్నారు. సత్యమైన విషయమున ఊహలు ఏమియు పనికి రావు. వారు చేయు పనులు నిశ్చయముగ దేవునికిఁ దెలియును. 37. ఈ ఖురానును దేవుఁడు తప్ప మఱెవ్వఁడును చేయఁజాలఁడు. కాని యిది తనకు పూర్వమున్న గ్రంథములను సత్యపఱచును. మానవులకు విధింపఁబడిన ధర్మములను వివరించును. అందెట్టి సందేహము లేదు. అది సర్వలోకముల ప్రభువు నుండి వచ్చినది. 38. ఏమి ఖురానును ముహమ్మదు కల్పించి కొనెను అని వారు పలుకుచున్నారా? (అటులైన) దానివంటి ఒక సూరాను కల్పించి మీరును తీసికొనిరండు. మీరు సత్యవంతులైనచో దేవుని దప్ప మీరెవరిని పిల్చికొనఁగలరో వారి నందఱిని పిలిచికొనుఁడు అని ఓ ప్రవక్తా! పలుకుము. కాని వారు తాము గ్రహించుకొనలేని దానిని తిరస్కరింపసాగిరి. ఇంకను వారి యొద్దకు దాని వాస్తవ విషయము రాలేదు. వారికి ముందున్న వారును ఇటులే తిరస్కరించుచుండిరి. కావున పాపులగతి యేమాయెనో చూడుము. 40. వారిలో కొందఱు ఖురానును నమ్మువారును గలరు. వారిలో కొందఱు దానిని నమ్మరు. అల్లరి (ఫసాదు) చేయువారిని నీ ప్రభువు బాగుగ నెఱుంగును. 41. వారు నిన్ను తిరస్కరించినచో "నాకు నాపని యున్నది. మీకు మీ పని యున్నది. నాపనినిఁ గూర్చి మీకు బాధ్యత లేదు. మీ పనుల బాధ్యత నాకులేదు. అని పలుకుము.

42. వమిన్-హుమ్-మన్-యస్-తమిఊన-ఇలైక-అఫ-అన్త-తుస్-మి-ఉస్-సుమ్మ-వలౌ-కానూ-లా-యత్-ఖిలూన్. 43. వ-మిన్-హుమ్-మన్-యన్-జురు-ఇలైక. అఫ-అన్త-తహ్-దిల్-ఉమ్-య-వలౌ-కానూ-లా-యుబ్సిరూన్. 44. ఇన్నల్లాహ-లాయజ్-లిమున్నాస-షైఅన్-వలాకిన్-నన్నాస-అన్-ఫుసహుమ్-యజ్లి-మూన్. 45. వ-యౌమయహ్-షురు-హుమ్-కఅల్-లమ్-యల్-బసూ-ఇల్లా-సా-అతమ్-మినన్-నహారి-యత-ఆరఫూన-బైన-హుమ్-ఖద్-ఖసి-రల్-లజీన-కజ్-జబూ-బి-లిఖా-ఇల్లాహి-వ-మా-కానూ-ముహ్-తదీన్. 46. వ-ఇమ్మా-నురి-యన్నక-బఅజల్-లజీ-నఇదు-హుమ్-ఔనత-వఫ్ఫ-యన్నక-ఫ-ఇలైనా-మర్-జి-ఉహుమ్-సుమ్-మల్లాహు-షహీదున్-అలా-మా-యఫ్-అలూన్. 47. వ-లికుల్లి-ఉమ్మతిర్-రసూలున్-ఫ ఇజా-జాఅ-రసూలుహుమ్-ఖుజియ-బైన-హుమ్-బిల్ఖిస్తి-వ-హుమ్-లా-యుజ్-లమూన్. 48. వ-యఖూలూన-మతా-హాజల్-వఅదు-ఇన్-కున్తుమ్-సాదిఖీన్. 49. ఖుల్-లా-అమ్-లికు-లి-నఫ్-సీ-జర్రన్-వలా-నఫ్-అన్-ఇల్లా-మా-షా-అల్లాహు-లి-కుల్లి ఉమ్మతిన్-అజలున్-ఇజా-జాఅ-అజ-లుహుమ్-ఫలా-యస్-తాఖిరూన-సాఅ-తన్-వలా-యస్-తఖ్-దిమూన్. 50. ఖుల్-అరఐ-తుమ్-ఇన్అతా-కుమ్-అజా-బుహూ-బయా-తన్-ఔ-నహారమ్-మాజా-యస్-తఅ్జిలు-మిన్హుల్-ముజ్రి-మూన్. 51. అ-సుమ్మ-ఇజా-మా-వఖఅ-ఆమన్-తుమ్-బిహీ-ఆల్-ఆన-వఖద్-కున్తుమ్-బిహీ-తస్-తఅ్-జిలూన్. 52. సుమ్మ-ఖీల-లిల్-లజీన-జలమూ-జూఖూ-అజా-బల్-ఖుల్ది-హల్-తుజ్-జౌన-ఇల్లా-బిమా-కున్తుమ్-తక్-సిబూన్.

یعتذرون ۱۱ ۲۱۵ یونس ۱۰

وَمِنْهُمْ مَّنْ يَّسْتَمِعُوْنَ اِلَيْكَ ؕ اَفَاَنْتَ تُسْمِعُ الصُّمَّ وَلَوْ كَانُوْا
لَا يَعْقِلُوْنَ ﴿۴۲﴾ وَمِنْهُمْ مَّنْ يَّنْظُرُ اِلَيْكَ ؕ اَفَاَنْتَ تَهْدِى الْعُمْىَ وَ
لَوْ كَانُوْا لَا يُبْصِرُوْنَ ﴿۴۳﴾ اِنَّ اللّٰهَ لَا يَظْلِمُ النَّاسَ شَيْـًٔا وَّ لٰكِنَّ
النَّاسَ اَنْفُسَهُمْ يَظْلِمُوْنَ ﴿۴۴﴾ وَيَوْمَ يَحْشُرُهُمْ كَاَنْ لَّمْ يَلْبَثُوْۤا اِلَّا
سَاعَةً مِّنَ النَّهَارِ يَتَعَارَفُوْنَ بَيْنَهُمْ ؕ قَدْ خَسِرَ الَّذِيْنَ كَذَّبُوْا
بِلِقَآءِ اللّٰهِ وَمَا كَانُوْا مُهْتَدِيْنَ ﴿۴۵﴾ وَاِمَّا نُرِيَنَّكَ بَعْضَ الَّذِىْ
نَعِدُهُمْ اَوْ نَتَوَفَّيَنَّكَ فَاِلَيْنَا مَرْجِعُهُمْ ثُمَّ اللّٰهُ شَهِيْدٌ عَلٰى مَا
يَفْعَلُوْنَ ﴿۴۶﴾ وَلِكُلِّ اُمَّةٍ رَّسُوْلٌ ۚ فَاِذَا جَآءَ رَسُوْلُهُمْ قُضِىَ بَيْنَهُمْ
بِالْقِسْطِ وَهُمْ لَا يُظْلَمُوْنَ ﴿۴۷﴾ وَيَقُوْلُوْنَ مَتٰى هٰذَا الْوَعْدُ اِنْ
كُنْتُمْ صٰدِقِيْنَ ﴿۴۸﴾ قُلْ لَّاۤ اَمْلِكُ لِنَفْسِىْ ضَرًّا وَّلَا نَفْعًا اِلَّا مَا شَآءَ
اللّٰهُ ؕ لِكُلِّ اُمَّةٍ اَجَلٌ ؕ اِذَا جَآءَ اَجَلُهُمْ فَلَا يَسْتَاْخِرُوْنَ سَاعَةً
وَّلَا يَسْتَقْدِمُوْنَ ﴿۴۹﴾ قُلْ اَرَءَيْتُمْ اِنْ اَتٰىكُمْ عَذَابُهٗ بَيَاتًا اَوْ نَهَارًا
مَّاذَا يَسْتَعْجِلُ مِنْهُ الْمُجْرِمُوْنَ ﴿۵۰﴾ اَثُمَّ اِذَا مَا وَقَعَ اٰمَنْتُمْ بِهٖ ؕ
آٰلْـٰٔنَ وَقَدْ كُنْتُمْ بِهٖ تَسْتَعْجِلُوْنَ ﴿۵۱﴾ ثُمَّ قِيْلَ لِلَّذِيْنَ ظَلَمُوْا
ذُوْقُوْا عَذَابَ الْخُلْدِ ۚ هَلْ تُجْزَوْنَ اِلَّا بِمَا كُنْتُمْ تَكْسِبُوْنَ ﴿۵۲﴾

منزل ۳

42.43. వారిలో కొందఱు నీవైపు చెవులుంచుచున్నారు. ఏమి! జ్ఞానము లేక చెవిటివారుగ నున్న వారికి నీవు వినిపింపఁగలవా? 44. వారిలో కొందఱు నీవైపు చూచుచున్నారు. దృష్టిలేక అంధులుగ నున్న వారికి నీవు మార్గము చూపఁగలవా? నిశ్చయముగ దేవుఁడు ప్రజలకు కొంచెమైనను అన్యాయము చేయఁడు. కాని ప్రజలు తమకు తామే అన్యాయము చేసికొనుచున్నారు. 45. దేవుఁడు ప్రజలను చేర్చు దినమున వారు దినములో నొక గడియ మాత్ర ముండినట్లు వారికితోఁచును. వారు పరస్పరము గుర్తింతురు. దేవుని దర్శనమును తిరస్కరించినందున వారు నిశ్చయముగ నష్టపడిరి. వారు సన్మార్గమునకు వచ్చినవారు కారు. 46. మేము వారితో వాగ్దానము చేయువానిలో కొన్నిటిని నీకు చూపిన లేదా నీకు మరణ మొసంగిన వారు మా యొద్దకే మరలి రావలసి యున్నది. మఱియు వారు చేయు కర్మలకు దేవుఁడు సాక్షిగ నున్నాఁడు. 47. ప్రతి జాతి వారికి ఒక ప్రవక్త యున్నాఁడు. వారి యొద్దకు వారి ప్రవక్త వచ్చినపుడు వారి తీర్పు న్యాయముగ చేయఁబడును. వారికి అన్యాయము జరుగదు. 48. వారు "మీరు సత్యవంతులైనచో ఈ వాగ్దానము ఎప్పుడు సంభవించును" అని పలుకుచున్నారు. 49. దేవుఁడు కోరునది తప్ప నా కొఱకు నేను మేలుగాని కీడుగాని చేసికొను అధికారము నాకులేదు. ప్రతి జాతి వారికిని ఒక కాలమున్నది. వారి కాలము వచ్చినపుడు ఒక గడియ వెనుక ముందు వారు కానేరరు. అని ఓ ప్రవక్త! పలుకుము. 50. సరే చూడుఁడు! దేవుని శిక్ష మీకు రాత్రిపూఁటయో లేదా పగటి పూఁటయో వచ్చినచో దానికి ముందుగానే పాపాత్ములు ఏమి చేసికొనఁగలరు. 51. శిక్ష వచ్చి పైఁబడిన తరువాతనా! మీరు దానిని నమ్ముదురు. ఏమి ఇపుడు మీరు నమ్మితిరి. దీనికి ముందు దానికొఱకు మీరు తొందర చేయుచుంటిరి గదా అని చెప్పఁబడును. 52. ఆ పిదప పాపాత్ములతో 'మీరు శాశ్వతమైన శిక్షననుభవింపుఁడు. మీరు చేయుచుండిన కర్మల ఫలితమే మీకు లభించును' అని చెప్పఁబడును.

53. వయస్-తమ్-బిఊనక-అ-హేఖ్-ఖున్-హువ. ఖుల్-
ఈవ-రబ్బీ-ఇన్నహూ-ల-హేఖ్‌ఖున్. వ-మా-అన్-తుమ్-బి-
ముత్-జి-జీన్. 54. వలౌ-అన్న-లికుల్లి-నఫ్సిన్-జలమత్-
మాఫిల్-అర్‌జి-లఫ్‌తదత్-బిహీ. వ-అసర్రున్-నదామత-
లమ్మా-రఅ-ఉల్-అజాబ-వఖు-జియ-బైన-హుమ్-
బిల్‌ఖిస్-తీ-వ-హుమ్-లా-యుజ్-లమూన్. 55. అలా-
ఇన్న-లిల్లాహి-మాఫిస్-సమావాతి-వల్-అర్‌జి-అలా-ఇన్న-
వత్-దల్లాహి-హఖ్ ఖున్-వలా-కిన్న-అక్‌సర-హుమ్-లా-
యత్-లమూన్. 56. హువ-యుహ్‌యీ-వ-యు-మీతు-
వ-ఇలైహి-తుర్-జఊన్. 57. యా-అయ్యు-హన్‌నాసు-ఖద్-
జా-అత్-కుమ్-మౌ-ఇజతుమ్-మిర్-రబ్బి-కుమ్-వ-
షిఫాఉల్-లిమా-ఫిస్-సుదూరి-వ-హుదన్-వ-రహ్-మ-
తుల్-లిల్-మూమినీన్. 58. ఖుల్-బి-ఫజ్-లిల్లాహి-వ-బి-
రహ్-మతిహీ-ఫ-బి-జాలిక-ఫల్-యఫ్-రహూ. హువ-
ఖైరుమ్-మిమ్మా-యజ్-మఊన్. 59. ఖుల్-అర-ఐ-తుమ్-
మా-అన్-జలల్లాహు-లకుమ్-మిర్-రిజ్-ఖిన్-ఫజ-తల్-
తుమ్-మిన్-హు-హరామన్-వహలాలన్-ఖుల్-అల్లాహు-
అజినలకుమ్-అమ్-తలల్లాహి-తఫ్‌తరూన్. 60. వ-మా-
జన్నుల్-లజీన-యఫ్-తరూన-తలల్లా-హిల్-కజిబ-
యౌమల్-ఖియామతి. ఇన్నల్-లాహ-లజూ-ఫజ్-లిన్-
తలన్-నాసి-వలా-కిన్న-అక్-సరహుమ్-లాయష్-కురూన్.
61. వ-మా-తకూను-ఫీ-షానిన్-వమా-తత్లూ-మిన్‌హు-
మిన్-ఖుర్‌ఆనిన్-వలా-తత్-మలూన-మిన్-తమలిన్-
ఇల్లా-కున్నా-తలై-కుమ్-షుహూ-దన్-ఇజ్-తుఫీ-జూన-
ఫీహి. వమా-యత్-జుబు-తర్-రబ్బిక-మిమ్-మిస్-ఖాలి-
జర్ర-తిన్-ఫిల్-అర్‌జి-వలా-ఫిస్-సమాఇ-వలా. అస్-గర
మిన్-జాలిక-వలా-అక్బర-ఇల్లా-ఫీ-కితాబిమ్-ముబీన్.



ويستنبئونك احق هو قل اي وربي انه لحق وما انتم بمعجزين ٥٣
ولو ان لكل نفس ظلمت ما في الارض لافتدت به واسروا الندامة
لما راوا العذاب وقضي بينهم بالقسط وهم لا يظلمون ٥٤ الا
ان لله ما في السموت والارض الا ان وعد الله حق ولكن
اكثرهم لا يعلمون ٥٥ هو يحي ويميت واليه ترجعون ٥٦ يايها
الناس قد جاءتكم موعظة من ربكم وشفاء لما في الصدور
وهدى ورحمة للمؤمنين ٥٧ قل بفضل الله وبرحمته
فبذلك فليفرحوا هو خير مما يجمعون ٥٨ قل ارءيتم ما انزل
الله لكم من رزق فجعلتم منه حراما وحللا قل آلله اذن
لكم ام على الله تفترون ٥٩ وما ظن الذين يفترون على الله
الكذب يوم القيمة ان الله لذو فضل على الناس ولكن
اكثرهم لا يشكرون ٦٠ وما تكون في شان وما تتلوا منه من
قران ولا تعملون من عمل الا كنا عليكم شهودا اذ تفيضون
فيه وما يعزب عن ربك من مثقال ذرة في الارض ولا
في السماء ولا اصغر من ذلك ولا اكبر الا في كتب مبين ٦١

منزل ٣

53. ఏమి యిది నిజమా అని వారు నీతో విచారించుచున్నారు. దేవుని ప్రమాణము. ఇది నిజము. మీరు దేవుని లొంగఁదీయలేరు. అని ఓ ప్రవక్త! పలుకుము. 54. పాపములు చేసిన ప్రతి మనుష్యుని యొద్ద భూమిలో నున్న సొమ్మంతయు ఉండినచో నిశ్చయముగ తనకు బదులుగ దాని నిచ్చివేయును. వారు శిక్షను రుచి చూచునపుడు లోలోపల పశ్చాత్తాపపడుదురు. వారి తీర్పు న్యాయముగ చేయఁబడును. అన్యాయము జరుగదు. 55. వినుఁడు. ఆకాశములలోను భూమిలోను ఉన్న సర్వము దేవునిదే. వినుఁడు. దేవుని వాగ్దానము నిజమైనది. వారిలోని పెక్కు మందికి తెలియదు. 56. అతఁడే ప్రాణము పోయుచున్నాఁడు. చావు నిచ్చుచున్నాఁడు. అతని యొద్దకే మీరు పోవలసియున్నది. 57.ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ యొద్దకు బోధయు, హృదయ రోగములకు స్వస్థతయు సన్మార్గమును, ముసల్మానులకు కరుణయు వచ్చినవి. 58. కావున దేవుని అనుగ్రహమునకును ఆతని దయకును వారు సంతోషపడవలెను. ఇది వారు కూర్చుచున్న దానికంటెను మేలైనది అని ఓ ప్రవక్తా! పలుకుము. 59. చూడుఁడు. దేవుఁడు మీ కొఱకు ఆహారమును సృష్టించెను. పిదప మీరు అందుకొన్నిటిని నిషేధించుకొంటిరి. మఱికొన్నిటిని ధర్మమైనవిగాఁ జేసికొంటిరి. అని ఓ ప్రవక్తా! పలుకుము. ఏమి దేవుఁడు మీకిట్లు సెలవిచ్చి యున్నాఁడా! లేక దేవునిపై అసత్యములు కల్పించుచున్నారా? అని పలుకుము. 60. దేవునిపై అసత్యములు కల్పించువారు తీర్పు దినమును గూర్చి ఏమి తలఁచియున్నారు? నిశ్చయముగ దేవుఁడు జనుల యెడ అనుగ్రహము గలవాఁడు. కాని వారిలోని పెక్కురు కృతజ్ఞత చూపరు. 61. ఓ ప్రవక్తా! నీవు ఏ స్థితిలో నున్నను, దేవుని నుండి వచ్చిన ఖురానును నీవు పఠించుచున్నపుడును, (ఓ జనులారా) మీరు పనులను చేయుచు అందు నిమగ్నులై యున్నపుడును మేము మిమ్ము చూచుచున్నాము. భూమిలోనున్న ఆకాశములలో నున్న ఒకరవంతయు నీ ప్రభువు నుండి మఱుఁగుపడియుండదు. దానికంటే చిన్నదిగాని పెద్దదిగాని స్పష్టమైన గ్రంథములో లేనిదిలేదు.

62. అలా-ఇన్న-ఔ-లియా-అల్లాహి-లా-ఖౌఫున్-తలైహిమ్-వలా-హుమ్-యహ్-జేమానూన్. 63. అల్-లజీన-ఆమనూ-వకానూ-యత్-తఖూన్. 64. లహు-ముల్-బుష్‌రా-ఫిల్-హేయా-తిద్-దున్యా-వఫిల్-ఆఖిరతి. లా-తబ్-దీల-లి-కలి-మా-తిల్లాహి-జాలిక-హువల్-ఫౌ-జుల్-తజీమ్. 65. వలా-యహ్-జున్‌క-ఖౌలు-హుమ్-ఇన్నల్-ఇజ్-జత-లిల్లాహి- జమీతన్-హువస్-సమీ ఉల్-తలీమ్. 66. అలా-ఇన్న-లిల్లాహి మన్-ఫిస్-సమావాతి-వ-మన్‌ఫిల్-అర్‌జి. వమా-యత్-తబి-ఉల్-లజీన-యద్-ఊన-మిన్-దూనిల్లాహి-షురకాఅ. ఇన్-యత్-తబి-ఊన-ఇల్-లజ్-జన్న-వ-ఇన్-హుమ్-ఇల్లా-యఖ్-రుసూన్. 67. హువల్-లజీ-జతల-లకుముల్-లైల-లితస్-కునూ-ఫీహి-వన్-నహార-ముబ్-సేరన్. ఇన్న-ఫీ-జాలిక-ల-ఆయా-తిల్‌లి-ఖౌమిన్-యస్-మఊన్. 68. ఖాలుత్-తఖ-జల్లాహు-వలదన్-సుబ్-హానహూ. హువల్-గనియ్యు. లహూ-మా-ఫిస్-సమా-వాతి-వ-యా-ఫిల్-అర్‌జి. ఇన్-ఇన్‌ద-కుమ్-మిన్-సుల్-తానిమ్-బి-హాజా. అ-తఖూలూన-తలల్లాహి-మాలా-తత్-లమూన్. 69. ఖుల్-ఇన్నల్-లజీన-యఫ్-తరూన-తలల్లా-హిల్-కజిబ-లా-యుఫ్‌లి-హూన్. 70. మతా-ఉన్-ఫిద్-దున్యా-సుమ్మ-ఇలైనా-మర్‌జి-ఉహుమ్-సుమ్మ-నుజీ-ఖుహుముల్-తజా-బష్-షదీద-బిమా-కానూ-యక్-ఫురూన్.

يعتذرون ١١ ٢١٧ يونس ١٠

أَلَآ إِنَّ أَوْلِيَآءَ ٱللَّهِ لَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ٦٢
ٱلَّذِينَ ءَامَنُوا۟ وَكَانُوا۟ يَتَّقُونَ ٦٣ لَهُمُ ٱلْبُشْرَىٰ فِى ٱلْحَيَوٰةِ
ٱلدُّنْيَا وَفِى ٱلْءَاخِرَةِ ۚ لَا تَبْدِيلَ لِكَلِمَٰتِ ٱللَّهِ ۚ ذَٰلِكَ هُوَ
ٱلْفَوْزُ ٱلْعَظِيمُ ٦٤ وَلَا يَحْزُنكَ قَوْلُهُمْ ۘ إِنَّ ٱلْعِزَّةَ لِلَّهِ
جَمِيعًا ۚ هُوَ ٱلسَّمِيعُ ٱلْعَلِيمُ ٦٥ أَلَآ إِنَّ لِلَّهِ مَن فِى ٱلسَّمَٰوَٰتِ
وَمَن فِى ٱلْأَرْضِ ۗ وَمَا يَتَّبِعُ ٱلَّذِينَ يَدْعُونَ مِن
دُونِ ٱللَّهِ شُرَكَآءَ ۚ إِن يَتَّبِعُونَ إِلَّا ٱلظَّنَّ وَإِنْ هُمْ إِلَّا
يَخْرُصُونَ ٦٦ هُوَ ٱلَّذِى جَعَلَ لَكُمُ ٱلَّيْلَ لِتَسْكُنُوا۟
فِيهِ وَٱلنَّهَارَ مُبْصِرًا ۚ إِنَّ فِى ذَٰلِكَ لَءَايَٰتٍ لِّقَوْمٍ
يَسْمَعُونَ ٦٧ قَالُوا۟ ٱتَّخَذَ ٱللَّهُ وَلَدًا ۗ سُبْحَٰنَهُۥ ۖ هُوَ ٱلْغَنِىُّ ۖ
لَهُۥ مَا فِى ٱلسَّمَٰوَٰتِ وَمَا فِى ٱلْأَرْضِ ۚ إِنْ عِندَكُم مِّن
سُلْطَٰنٍۭ بِهَٰذَآ ۚ أَتَقُولُونَ عَلَى ٱللَّهِ مَا لَا تَعْلَمُونَ ٦٨
قُلْ إِنَّ ٱلَّذِينَ يَفْتَرُونَ عَلَى ٱللَّهِ ٱلْكَذِبَ لَا
يُفْلِحُونَ ٦٩ مَتَٰعٌ فِى ٱلدُّنْيَا ثُمَّ إِلَيْنَا مَرْجِعُهُمْ ثُمَّ
نُذِيقُهُمُ ٱلْعَذَابَ ٱلشَّدِيدَ بِمَا كَانُوا۟ يَكْفُرُونَ ٧٠

منزل ٣

62. వినుఁడు. దేవునికి ప్రియులైనవారికి భయముగాని దుఃఖము గాని యుండనేరదు. 63. ఎవరు విశ్వసించి భయభక్తులు గలిగి యుండిరో 64. వారికి ఇహలోక జీవనమందును పరలోకమందును సంతోషవార్త గలదు. దేవుని పలుకులు మాఱవు. ఇదియే గొప్ప జయము. 65. వారి మాటల వలన నీవు చింతింపకుము. వాస్తవముగ సర్వశక్తి దేవునికే యున్నది. అతఁడే సర్వము వినువాఁడు, ఎఱుంగువాఁడు. 66. వినుము. ఆకాశములలోను, భూమిలోను ఉన్న సమస్తము దేవునిదే. దేవుని వదలి ఇతరు (చిల్లర దేవత)లను ప్రార్థించువారు అనుసరించునవి యూహలు మాత్రమే. వారు లేనిపోని ఊహలు చేయుచున్నారు. 67. మీరు రాత్రియందు విశ్రాంతి పుచ్చుకొనుటకై అతఁడే మీ కొఱకు రాత్రిని చేసెను. వెలుతురు నిచ్చునట్టి పగటిని చేసెను. నిశ్చయముగ అందు, వినునట్టి జనులకు సూచన లున్నవి. 68. దేవునికి కుమారుఁడున్నాఁడని కాఫిర్లు పలుకుచున్నారు. అతఁడు పరమ పవిత్రుఁడు. అతఁడు అక్కఱలేనివాఁడు. ఆకాశములలోను భూమిలోనున్న సమస్తము అతనిదే. దీనికి మీ యొద్ద ప్రమాణము లేదు. మీకు తెలియని దానిని దేవునిపై కల్పించుచున్నారా! 69 దేవునిపై అసత్యములు కల్పించువారు మేలు పొందరు అని ఓ ప్రవక్తా! పలుకుము. 70. ఇహలోకమున వారు కొంత లాభము పొందవలసినది. మరల వారు మా యొద్దకు మరలి రావలసియున్నది. ఆ పిదప వారి యవిశ్వాసమునకై కఠిన బాధను రుచి చూపెదము.

71. వత్లు-తేలై హిమ్-నబఅ-నూహిన్-ఇజ్-ఖాల-
లిఖౌమిహీ-యాఖౌమి-ఇన్-కాన-కబుర-తేలై కుమ్-
మఖామీ-వ-తజ్‌కీరీ-బి-ఆయా-తిల్లాహి-ఫ-తేలల్లా-హి-
తవక్కల్-తు-ఫ-అజ్-మిఊ-అమ్‌రకుమ్-వ-షుర-కా-
అకుమ్-సుమ్మ-లా-యకున్-అమ్రు-కుమ్-తేలై కుమ్-
గుమ్మతన్-సుమ్మఖ్-జూ-ఇలయ్య-వలా-తున్‌జిరూన్. 72.
ఫఇన్ తవల్-లైతుమ్-ఫమా సఅల్‌తుకుమ్-మిన్-అజ్రిన్-
ఇన్-అజ్రి-య-ఇల్లా-తేలల్లాహి-వ-ఉమిర్తు-అన్-అకూన-
మినల్-ముస్లి-మీన్. 73. ఫకజ్-జెబూహు-ఫనజ్-
జైనాహు-వ-మమ్-మ-అహూ-ఫిల్-ఫుల్‌కి-వ-జ-
అల్నా:హుమ్-ఖలా-ఇఫ-వ-అగ్-రఖ్-నల్-లజీన-కజ్-
జెబూ-బి-ఆయాతినా-ఫన్ జుర్-కైఫ-కాన-తేఖిబ-తుల్-
మున్‌జెరీన్. 74. సుమ్మ-బ అస్నా-మిమ్-
బఅ్‌దిహీరుసులన్-ఇలాఖౌమిహిమ్-ఫజాఊహుమ్-
బిల్‌బయ్యినాతి-ఫమాకానూ-లి-యూమినూ-బిమా-
కజ్‌జెబూ-బిహీ-మిన్‌ఖబ్లు-కజాలిక-నత్‌బఉ-
అలాఖులూబిన్-యుఅ్‌తదీన్. 75. సుమ్మ-బఅస్నా-మిమ్-
బఅ్‌ది-హిమ్-మూసా-వ-హారూన-ఇలా-ఫిర్-ఔన-వ-మల-
ఇ-హీ-బి-ఆయాతినా-ఫస్-తక్-బరూ-వ-కానూ-ఖౌమమ్-
ముజ్రి-మీన్. 76. ఫలమ్మా-జా-అహుముల్-హఖ్ఖు-
మిన్-ఇన్‌దినా-ఖాలూ-ఇన్న-హాజా-ల-సిహ్-రుమ్-ముబీన్.
77. ఖాల-మూసా-అ-త-ఖూలూన-లిల్-హఖ్ఖి-
లమ్మాజాఅ-కుమ్. అ-సిహ్-రున్-హాజా. వలాయుఫ్-
లిహుస్-సాహిరూన్. 78. ఖాలూ-అజీతనా-లి-తల్-ఫితనా-
అమ్మా-వజద్నా-తేలైహి-ఆబా-అనా-వ-తకూన-లకు-
మల్-కిబ్-రియాఉ-ఫిల్-అర్ జి.వ-మా-నహ్‌ను-లకుమా-
బి-మూమినీన్.



وقف لازم

وَاتْلُ عَلَيْهِمْ نَبَاَ نُوْحٍ اِذْ قَالَ لِقَوْمِهٖ يٰقَوْمِ اِنْ كَانَ كَبُرَ عَلَيْكُمْ
مَّقَامِيْ وَتَذْكِيْرِيْ بِاٰيٰتِ اللّٰهِ فَعَلَى اللّٰهِ تَوَكَّلْتُ فَاَجْمِعُوْٓا
اَمْرَكُمْ وَشُرَكَآءَكُمْ ثُمَّ لَا يَكُنْ اَمْرُكُمْ عَلَيْكُمْ غُمَّةً ثُمَّ اقْضُوْٓا اِلَيَّ وَ
لَا تُنْظِرُوْنِ ﴿٧١﴾ فَاِنْ تَوَلَّيْتُمْ فَمَا سَاَلْتُكُمْ مِّنْ اَجْرٍ اِنْ اَجْرِيَ
اِلَّا عَلَى اللّٰهِ وَاُمِرْتُ اَنْ اَكُوْنَ مِنَ الْمُسْلِمِيْنَ ﴿٧٢﴾ فَكَذَّبُوْهُ
فَنَجَّيْنٰهُ وَمَنْ مَّعَهٗ فِي الْفُلْكِ وَجَعَلْنٰهُمْ خَلٰٓئِفَ وَاَغْرَقْنَا
الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا فَانْظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُنْذَرِيْنَ ﴿٧٣﴾
ثُمَّ بَعَثْنَا مِنْ بَعْدِهٖ رُسُلًا اِلٰى قَوْمِهِمْ فَجَآءُوْهُمْ بِالْبَيِّنٰتِ
فَمَا كَانُوْا لِيُؤْمِنُوْا بِمَا كَذَّبُوْا بِهٖ مِنْ قَبْلُ كَذٰلِكَ نَطْبَعُ عَلٰى
قُلُوْبِ الْمُعْتَدِيْنَ ﴿٧٤﴾ ثُمَّ بَعَثْنَا مِنْ بَعْدِهِمْ مُّوْسٰى وَهٰرُوْنَ اِلٰى
فِرْعَوْنَ وَمَلَا۠ئِهٖ بِاٰيٰتِنَا فَاسْتَكْبَرُوْا وَكَانُوْا قَوْمًا مُّجْرِمِيْنَ ﴿٧٥﴾
فَلَمَّا جَآءَهُمُ الْحَقُّ مِنْ عِنْدِنَا قَالُوْٓا اِنَّ هٰذَا لَسِحْرٌ مُّبِيْنٌ ﴿٧٦﴾
قَالَ مُوْسٰٓى اَتَقُوْلُوْنَ لِلْحَقِّ لَمَّا جَآءَكُمْ اَسِحْرٌ هٰذَا وَلَا يُفْلِحُ
السّٰحِرُوْنَ ﴿٧٧﴾ قَالُوْٓا اَجِئْتَنَا لِتَلْفِتَنَا عَمَّا وَجَدْنَا عَلَيْهِ اٰبَآءَنَا
وَتَكُوْنَ لَكُمَا الْكِبْرِيَآءُ فِي الْاَرْضِ وَمَا نَحْنُ لَكُمَا بِمُؤْمِنِيْنَ ﴿٧٨﴾



71. నీవు నూహు విషయమును వారికి వినిపింపుము. అతఁడు తన జాతివారితో "ఓ నా జాతివారలార! నా
యుండుటయు దేవుని ధర్మములు బోధించుటయు మీకు కష్టముగ నున్నచో నేను దేవునిపై ఆధారపడితిని.
మీరందఱు కలిసి మీపని మీరు చేయుఁడు. మీ చిల్లర దేవతలను సేకరించుకొనుఁడు. మరల మీ పనిలో
మీకెట్టి సందేహముండకూడదు. ఆ పిదప మీరు నా విషయమున చేయవలసినది చేసి తీరుఁడు. నాకు వ్యవధి
నొసంగకుఁడు. 72. మీరు ముఖము త్రిప్పుకొని పోయినచో నేను మిమ్ము ప్రతిఫలము నడుగలేదు. నా ప్రతిఫలము
దేవుని వద్ద నున్నది. నేను విధేయుఁడనై యుండునట్లుగ నాకు అజ్ఞ అయినది, అని పలికెను. 73. ఆ పిదప వారు
అతనిని తిరస్కరించిరి. కావున మేము అతనిని అతనితో పాటు నావలో నున్న వారిని రక్షించి వారిని భూమిపై
నివసింపఁ జేసితిమి. మా సూచనలను తిరస్కరించిన వారిని ముంచివేసితిమి. చూడుము. భయబోధ చేయఁబడిన
వారి గతి యేమాయెనో! 74. ఆ పిదప మేము నూహు తరువాత ప్రవక్తలను వారి వారి జాతి వారి యొద్దకు
నంపితిమి. ప్రవక్తలు వారి యొద్దకు స్పష్టమైన సూచనలను తీసికొని వచ్చిరి. కావున జనులు తాము పూర్వము
తిరస్కరించిన దానిని విశ్వసించువారు కాకపోయిరి. ఇట్లు మితిమీఱిపోవువారి హృదయములపై మేము
ముద్రవేయుచున్నాము. 75. మరల వారి పిదప మూసాకును హారూనునకును మాసూచనల నిచ్చి ఫిరౌను వద్దకును
అతని అధికారుల యొద్దకును పంపితిమి. ఆ పిదప వారు గర్వము వహింపసాగిరి. వారు దుర్మార్గులై నట్టి జనులుగ
నుండిరి. 76. పిదప వారి యొద్దకు మా యొద్ద నుండి సత్యము రాఁగా ఇది స్పష్టమైన జాలవిద్య అని చెప్పసాగిరి.
77. "మీ యొద్దకు సత్యము రాఁగా దాని విషయమున ఇట్లు మీరు పలుకుచున్నారా? ఏమి ఇది జాలవిద్యయా!
జాలవిద్యగాండ్రు ముక్తి పొందరు" అని మూసా చెప్పెను. 78. "మా తాత ముత్తాతలుండిన మార్గము నుండి మమ్ము
తప్పించుటకా! మీ యిద్దఱికి భూమిపై అధికారము లభింపవలెననియా! నీవు మా యొద్దకు వచ్చితివా! మేము
మిమ్ము నమ్ముువారలము కాము" అని వారు పలక సాగిరి.

79. వ-ఖాల-ఫిర్-ఔ-నూ-తూనీ-బికుల్లి-సాహిరిన్-తలీమ్. 80. ఫలమ్మా-జా-అస్-సహ-రతు-ఖాల లహుమ్-మూసా-అల్ఖూ మాఅన్తుమ్-ముల్ఖూన్. 81. ఫలమ్మా-అల్ఖౌ-ఖాలమూసా-మాజీతుమ్-బిహిస్-సిహ్రు. ఇన్నల్లాహ-సయుబ్-తిలుహూ. ఇన్నల్లాహ-లా-యుస్లిహు-అమలల్-ముఫ్-సిదీన్. 82. వ-యు-హిఖ్-ఖుల్లా-హుల్-హఖ్ఖ-బి-కలి-మా-తిహీ-వలౌ-కరి-హల్-ముజ్-రిమూన్. 83. ఫమా-ఆమన-లి-మూసా-ఇల్లా-జుర్రీ-య్యతుమ్-మిన్-ఖౌమిహీ-అలా-ఖౌఫిమ్-మిన్-ఫిర్ఔన-వ-మల-ఇహిమ్-అన్-యఫ్-తిన-హుమ్-. వఇన్న-ఫిర్ఔన-ల-ఆలిన్-ఫిల్-అర్జి-వ-ఇన్నహూ-లమినల్-ముస్రి-ఫీన్. 84. వఖాల-మూసా-యా-ఖౌమి-ఇన్-కున్తుమ్-అమన్-తుమ్-బిల్లాహి-ఫ-అలైహి-తవక్-కలూ-ఇన్-కున్తుమ్-ముస్లి-మీన్. 85. ఫ-ఖాలూ-అలల్లాహి-తవక్కల్నా-రబ్బనా-లాతజ్-అల్నా-ఫిత్-నతల్-లిల్-ఖౌమిజ్-జాలిమీన్. 86. వ-నజ్-జినా-బి-రహ్-మతిక-మినల్-ఖౌమిల్-కాఫిరీన్. 87. వఔ-హైనా-ఇలా-మూసా-వ-అఖీహి-అన్-తబవ్వ-ఆ-లిఖౌమి-కుమా-బి-మిస్ర-బుయూ-తన్-వజ్-అలూ-బు-యూతకుమ్-ఖిబ్ల-తన్-వ-అఖీ-ముస్-సలాత-వ-బష్-షిరిల్-మూమినీన్. 88. వ-ఖాల-మూసా-రబ్బనా-ఇన్నక-ఆతైత-ఫిర్-ఔన-వ-మల-అహూ-జీనతన్-వ-అమ్వా-లన్-ఫిల్-హయాతిద్-దున్యా-రబ్బనా-లి-యుజిల్లూ-అన్-సబీలిక-రబ్బ-నత్మిస్-అలా-అమ్వా-లిహిమ్-వష్-దుద్-అలా-ఖులూ-బిహిమ్-ఫలా-యూమినూ-హత్తా-యర-ఉల్-అజా-బల్-అలీమ్.

يعتذرون ١١ ٢١٩ يونس ١٠

وَقَالَ فِرْعَوْنُ ائْتُونِي بِكُلِّ سَاحِرٍ عَلِيمٍ ﴿٧٩﴾ فَلَمَّا جَاءَ السَّحَرَةُ
قَالَ لَهُم مُّوسَىٰ أَلْقُوا مَا أَنتُم مُّلْقُونَ ﴿٨٠﴾ فَلَمَّا أَلْقَوْا قَالَ مُوسَىٰ
مَا جِئْتُم بِهِ السِّحْرُ ۖ إِنَّ اللَّهَ سَيُبْطِلُهُ ۖ إِنَّ اللَّهَ لَا يُصْلِحُ عَمَلَ
الْمُفْسِدِينَ ﴿٨١﴾ وَيُحِقُّ اللَّهُ الْحَقَّ بِكَلِمَاتِهِ وَلَوْ كَرِهَ الْمُجْرِمُونَ ﴿٨٢﴾ ع
فَمَا آمَنَ لِمُوسَىٰ إِلَّا ذُرِّيَّةٌ مِّن قَوْمِهِ عَلَىٰ خَوْفٍ مِّن فِرْعَوْنَ
وَمَلَئِهِمْ أَن يَفْتِنَهُمْ ۚ وَإِنَّ فِرْعَوْنَ لَعَالٍ فِي الْأَرْضِ وَإِنَّهُ
لَمِنَ الْمُسْرِفِينَ ﴿٨٣﴾ وَقَالَ مُوسَىٰ يَا قَوْمِ إِن كُنتُمْ آمَنتُم بِاللَّهِ
فَعَلَيْهِ تَوَكَّلُوا إِن كُنتُم مُّسْلِمِينَ ﴿٨٤﴾ فَقَالُوا عَلَى اللَّهِ تَوَكَّلْنَا
رَبَّنَا لَا تَجْعَلْنَا فِتْنَةً لِّلْقَوْمِ الظَّالِمِينَ ﴿٨٥﴾ وَنَجِّنَا بِرَحْمَتِكَ مِنَ
الْقَوْمِ الْكَافِرِينَ ﴿٨٦﴾ وَأَوْحَيْنَا إِلَىٰ مُوسَىٰ وَأَخِيهِ أَن تَبَوَّآ
لِقَوْمِكُمَا بِمِصْرَ بُيُوتًا وَاجْعَلُوا بُيُوتَكُمْ قِبْلَةً وَأَقِيمُوا
الصَّلَاةَ ۗ وَبَشِّرِ الْمُؤْمِنِينَ ﴿٨٧﴾ وَقَالَ مُوسَىٰ رَبَّنَا إِنَّكَ
آتَيْتَ فِرْعَوْنَ وَمَلَأَهُ زِينَةً وَأَمْوَالًا فِي الْحَيَاةِ الدُّنْيَا
رَبَّنَا لِيُضِلُّوا عَن سَبِيلِكَ ۖ رَبَّنَا اطْمِسْ عَلَىٰ أَمْوَالِهِمْ وَاشْدُدْ
عَلَىٰ قُلُوبِهِمْ فَلَا يُؤْمِنُوا حَتَّىٰ يَرَوُا الْعَذَابَ الْأَلِيمَ ﴿٨٨﴾

منزل ٣

79. ఫిరౌను "జాలవిద్య నెఱింగిన ప్రతి వానిని నా యొద్దకు తీసికొనిరండు" అని పలికెను. 80. ఆ పిదప జాల విద్యగాండ్రు రాఁగా వారితో "మీరు పడవేయవలెనని యున్న దానిని పడవేయుఁడు" అని మూసా పలికెను. 81. వారు పడవేయఁగా "మీరు తెచ్చినది జాలవిద్య. ఇఁక దేవుఁడు దీనిని వృథపఱచును. నిశ్చయముగ దేవుఁడు దుష్టుల కార్యములను చక్కపఱచఁడు. 82. దుర్మార్గులు ఇష్టపడకున్నను దేవుడు తన సెలవుచే సత్యమును స్థిరపఱచును" అని మూసా పలికెను. 83. పిదప ఫిరౌను మఱియు తమ అధికారులు తమకు బాధలు పెట్టుదురను భయముతో మూసా కులము వారితో కొందఱు మాత్రము మూసాను విశ్వసించిరి. ఫిరౌను భూమిపై బలము గలిగి మితిమీఱిపోవుచుండెను. 84. "ఓ నా జనులారా! మీరు దేవుని విశ్వసించి విధేయులై యున్నచో ఆతని పైననే ఆధారపడుఁడు" అని మూసా పలికెను. 85. అపుడు వారు "మేము దేవునిపై నాధారపడితిమి. ఓ మా ప్రభువా! అన్యాయస్థులైనట్టి ఈ జనులు మాపై బలవంతము చేయునట్లుగ మమ్ము వదలిపెట్టకుము. 86. నీ దయతో మమ్ము అవిశ్వాసుల నుండి రక్షింపుము" అని పలికిరి. 87. మూసాకును, ఆతని సహోదరునకును "మీరు మీ జనుల కొఱకు మిసరులో గృహములను ఏర్పఱుపుఁడు. మీ యిండ్లు ఖిబ్లావైపుగ నుండునట్లు చేయుఁడు. నమాజును స్థిరముగా సలుపుఁడు. విశ్వాసులకు సంతోషవార్త వినిపింపుము" అని సందేశము పంపితిమి. 88. ఓ మా ప్రభువా! నీవు ఫిరౌనునకును ఆతని అధికారులకును, అందమును ధనమును ఇహలోకమందు నొసంగితివి. ఓ మా ప్రభువా! వారు నీ మార్గము నుండి ప్రజలను తప్పించుటకే యొసంగితివి. ఓ మా ప్రభువా! వారి సంపదలను నాశము చేయుము. వారు దుఃఖకరమైన బాధ చూచునంత వఱకు విశ్వసింపక యుండునట్లుగా వారి హృదయములను కఠినములఁగఁ జేయుము అని మూసా వేఁడెను.

89. ఖాల-ఖద్-ఉజీబత్-దత్-వ-తుకుమా-ఫస్-తఖీమా-
వలా-తత్-తబి-తెన్ని-నబీ-లల్-లజీన-లా-యత్-
లమూన్. 90. వ-జా-వజ్‌నా-బి-బనీ-ఇస్రాయీ-లల్-
బహ్‌ర-ఫ-అత్-బతే-హుమ్-ఫిర్-ఔను-వ-జునూదుహూ-
బగ్-యన్-వ-తేద్-వన్. హేత్తా-ఇజా-అద్-రక-హుల్-
గరఖు-ఖాల-ఆమన్ తు-అన్నహూ-లా-ఇలాహ-ఇల్-లల్-
లజీ-ఆమనత్-బిహీ-బనూ-ఇస్రాయీల-వ-అనా-మినల్-
ముస్లి-మీన్. 91. ఆల్-ఆన-వఖద్-అసైత-ఖబ్లు-వకున్త-
మినల్-ముఫ్‌సిదీన్. 92. ఫల్-యౌమ-నునజ్‌జీక-బి-
బదనిక-లి-తకూన-లిమన్-ఖల్-ఫక-ఆయతన్-వఇన్న-
కసీ-రమ్-మినన్నా-సి-అన్-ఆయాతినా-ల-గాఫిలూన్. 93.
వల-ఖద్-బవ్వా-నా-బనీ-ఇస్రాయీల-ము-బవ్వ-అ-
సిద్‌ఖిన్-వ-ర-జఖ్‌నా-హుమ్-మినత్-తయ్యి-బాతి-
ఫమఖ్-తలఫూ-హేత్తా-జాఅ-హుముల్-ఇల్‌ము. ఇన్న-
రబ్బక-యఖ్‌జీ-బైన-హుమ్-యౌమల్-ఖియా-మతి-
ఫీమా-కానూ-ఫీహి-యఖ్-తలి-ఫూన్. 94. ఫ-ఇన్-కున్త-
ఫీ-షక్కిమ్-మిమ్మా-అన్-జల్నా-ఇలైక-ఫస్-అలిల్-లజీన-
యఖ్‌ర-ఊనల్-కితాబ-మిన్-ఖబ్-లిక-లఖద్-జాఅకల్-
హఖ్-ఖు-మిర్-రబ్బిక-ఫలా-తకూనన్న-మినల్-ముమ్-
తరీన్. 95. వలా-తకూనన్న-మినల్-లజీన-కజ్-జబూ-
బిఆయాతిల్లాహి-ఫతకూన-మినల్-ఖాసిరీన్ 96. ఇన్-
నల్లజీన-హఖ్‌ఖత్-అలైహిమ్-కలి-మతు-రబ్బిక-లా-
యూమినూన్. 97. వలౌ-జా-అత్-హుమ్-కుల్లు-ఆయతిన్-
హేత్తా-యర-ఉల్-అజా-బల్-అలీమ్.

يعتذرون ١١ ٢٢٠ يونس ١٠

قَالَ قَدْ أُجِيبَت دَّعْوَتُكُمَا فَاسْتَقِيمَا وَلَا تَتَّبِعَآنِّ سَبِيلَ
الَّذِينَ لَا يَعْلَمُونَ ﴿٨٩﴾ وَجَاوَزْنَا بِبَنِيٓ إِسْرَآءِيلَ الْبَحْرَ فَأَتْبَعَهُمْ
فِرْعَوْنُ وَجُنُودُهُ بَغْيًا وَعَدْوًا حَتَّىٰٓ إِذَآ أَدْرَكَهُ الْغَرَقُ قَالَ
آمَنتُ أَنَّهُ لَآ إِلَٰهَ إِلَّا الَّذِيٓ آمَنَتْ بِهِ بَنُوٓا إِسْرَآءِيلَ وَ
أَنَا مِنَ الْمُسْلِمِينَ ﴿٩٠﴾ آلْـَٰٔنَ وَقَدْ عَصَيْتَ قَبْلُ وَكُنتَ مِنَ
الْمُفْسِدِينَ ﴿٩١﴾ فَالْيَوْمَ نُنَجِّيكَ بِبَدَنِكَ لِتَكُونَ لِمَنْ خَلْفَكَ
آيَةً وَإِنَّ كَثِيرًا مِّنَ النَّاسِ عَنْ آيَاتِنَا لَغَافِلُونَ ﴿٩٢﴾ وَلَقَدْ
بَوَّأْنَا بَنِيٓ إِسْرَآءِيلَ مُبَوَّأَ صِدْقٍ وَرَزَقْنَاهُم مِّنَ الطَّيِّبَاتِ
فَمَا اخْتَلَفُوا حَتَّىٰ جَآءَهُمُ الْعِلْمُ إِنَّ رَبَّكَ يَقْضِي بَيْنَهُمْ
يَوْمَ الْقِيَامَةِ فِيمَا كَانُوا فِيهِ يَخْتَلِفُونَ ﴿٩٣﴾ فَإِن كُنتَ فِي شَكٍّ
مِّمَّآ أَنزَلْنَآ إِلَيْكَ فَسْـَٔلِ الَّذِينَ يَقْرَءُونَ الْكِتَابَ مِن
قَبْلِكَ لَقَدْ جَآءَكَ الْحَقُّ مِن رَّبِّكَ فَلَا تَكُونَنَّ مِنَ الْمُمْتَرِينَ ﴿٩٤﴾
وَلَا تَكُونَنَّ مِنَ الَّذِينَ كَذَّبُوا بِآيَاتِ اللَّهِ فَتَكُونَ مِنَ
الْخَاسِرِينَ ﴿٩٥﴾ إِنَّ الَّذِينَ حَقَّتْ عَلَيْهِمْ كَلِمَتُ رَبِّكَ لَا
يُؤْمِنُونَ ﴿٩٦﴾ وَلَوْ جَآءَتْهُمْ كُلُّ آيَةٍ حَتَّىٰ يَرَوُا الْعَذَابَ الْأَلِيمَ ﴿٩٧﴾

منزل ٣

89. మీ యిద్దఱి ప్రార్థన అంగీకరింపఁబడియెను. కావున మీరు స్థిరముగ నుండుఁడు. తెలియని వారి మార్గము అనుసరింపకుఁడు" అని దేవుఁడు పలికెను. 90. మేము ఇస్రాయీలియులను సముద్రము దాఁటించితిమి. ఆ పిదప ఫిరౌను అతని సైన్యము దౌర్జన్యముతో అన్యాయముగా వారిని వెంబడించిరి. తుదకు ఫిరౌను మునిఁగిపోవుచు "ఎవ్వనిని ఇస్రాయీలియులు విశ్వసించిరో అతఁడు తప్ప వేఱు దేవుఁడే లేఁడని నేను విశ్వసించితిని. నేను విధేయులతో చేరితిని" అని చెప్పెను. 91. "ఇపుడా! నీవిట్లు పలుకుచున్నావు. దీనికి పూర్వము అవిధేయత వహించి యుంటివి. నీవు దుర్మార్గులతో చేరి యుంటివి. కావున నీ తరువాత వచ్చువారికి నీవు ఒక సూచనగా నుండుటకై ఈ దినము నీ శవము (సముద్రమట్టము చేరకుండ) రక్షింతుము. నిశ్చయముగా పెక్కుమంది జనులు మాశక్తి సూచనలఁ గూర్చి అజాగ్రత్తగా నున్నారు" (అని చెప్పఁబడెను.) 92. 93. మేము ఇస్రాయీలియులకు ఉన్నత స్థానమును తినుటకు మంచి పదార్థముల నొసంగితిమి. కావున వారికి సందేశము వచ్చునంత వఱకు వారు వేఱు వేఱు కాలేదు. నిశ్చయముగ నీ ప్రభువు వారు కలహించు విషయములను గూర్చి తీర్పు దినమునందు వారి మధ్య తీర్పు చేయును. 94. మేము నీకు పంపినదానిఁ గూర్చి సందేహమున్నచో నీకు పూర్వము, గ్రంథమును పఠించుచున్న వారి నడుగుము. నిశ్చయముగ నీ ప్రభువు నుండి నీ యొద్దకు సత్యము వచ్చినది. నీవు సందేహించు వారితో చేరకుము. 95. దేవుని సూచనలను తిరస్కరించిన వారితో చేరకుము. అటులైనచో నీవు కూడ నష్టము పొందిన వారితో చేరెదవు. 96. ఎవరి విషయమున నీ ప్రభువు వాక్యము స్థిరమాయెనో వారు విశ్వసింపరు. 97. ఒకవేళ వారి యొద్దకు అన్ని సూచనలు వచ్చినను వారు దుఃఖకరమైన బాధ చూడనంత వఱకు విశ్వసింపరు.

98. ఫ-లౌ-లా-కానత్-ఖర్-యతున్-ఆమనత్-ఫ-న-ఫ-
తహా-ఈమాను-హా-ఇల్లా-ఖౌమ-యూనుస. లమ్మా-
ఆమనూ-కషఫ్నా-అన్-హుమ్-తేజా-బల్-ఖిజ్‌యి-ఫిల్-
హయా-తిద్-దున్యా-వ-మత్-తత్‌నా-హుమ్-ఇలా-హీన్.
99. వలౌ-షాఅ-రబ్బుక-ల-ఆ-మన-మన్-ఫిల్-అర్‌జి-
కుల్లు-హుమ్-జమీ-తన్- అఫ-అన్త-తుక్-రిహున్-నాస-
హత్తా-యకూనూ-మూమినీన్. 100. వ-మా-కాన-లి-నఫ్-
సిన్-అన్-తూమిన-ఇల్లా-బి-ఇజ్-నిల్లాహి-వ-యజ్-
తలుర్-రిజ్‌స-తలల్-లజీన-లా-యత్-ఖిలూన్. 101.
ఖులిన్-జురూ-మాజా-ఫిస్-సమా-వాతి-వల్-అర్‌జి.వమా-
తుగ్-నిల్-ఆయాతు-వన్-నుజేరు-తన్-ఖౌమిల్-లా-
యూమినూన్. 102. ఫ హల్‌యన్-తజిరూన-ఇల్లా-మిస్‌ల-
అయ్యామిల్-లజీన-ఖలౌ-మిన్-ఖబ్లి-హిమ్. ఖుల్-ఫన్-
తజిరూ-ఇన్నీ-మతకుమ్-మినల్-మున్-తజిరీన్. 103.
సుమ్మ-ను-నజ్‌జీ-రుసు-లనా-వల్-లజీన-ఆమనూ-
కజాలిక-హఖ్ఖ్-ఖన్-తలైనా-నున్-జిల్-మూమినీన్. 104.
ఖుల్-యా-అయ్యు-హన్నాసు-ఇన్-కున్తుమ్-ఫీ-షక్కిమ్-
మిన్-దీనీ-ఫలా-అత్-బు-దుల్-లజీన-తత్-బుదూన-
మిన్-దూ-నిల్లాహి-వలా-కిన్-అత్-బుదుల్లా-హల్-లజీ-
యత-వఫ్‌ఫా-కుమ్-వ-ఉమిర్‌తు-అన్-అకూన-మినల్-
మూమినీన్. 105. వఅన్-అఖిమ్-వజ్-హక-లిద్దీని-
హనీఫన్-వలా-తకూనన్న-మినల్-ముష్రికీన్. 106. వలా-
తద్‌ఉ-మిన్-దూనిల్లాహి-మా-లా-యన్-ఫఉ-క-వలాయ-
జుర్రుక-ఫ ఇన్-ఫ-తల్‌త-ఫఇన్నక -ఇజమ్-మినజ్-
జాలిమీన్.

يعتذرون ١١ ٢٢١ يونس ١٠

فَلَوْلَا كَانَتْ قَرْيَةٌ اٰمَنَتْ فَنَفَعَهَآ اِيْمَانُهَآ اِلَّا قَوْمَ يُوْنُسَ ۚ لَمَّآ
اٰمَنُوْا كَشَفْنَا عَنْهُمْ عَذَابَ الْخِزْيِ فِي الْحَيٰوةِ الدُّنْيَا وَمَتَّعْنٰهُمْ
اِلٰى حِيْنٍ ﴿٩٨﴾ وَلَوْ شَآءَ رَبُّكَ لَاٰمَنَ مَنْ فِي الْاَرْضِ كُلُّهُمْ جَمِيْعًا ۚ
اَفَاَنْتَ تُكْرِهُ النَّاسَ حَتّٰى يَكُوْنُوْا مُؤْمِنِيْنَ ﴿٩٩﴾ وَمَا كَانَ لِنَفْسٍ
اَنْ تُؤْمِنَ اِلَّا بِاِذْنِ اللّٰهِ ۚ وَيَجْعَلُ الرِّجْسَ عَلَى الَّذِيْنَ لَا
يَعْقِلُوْنَ ﴿١٠٠﴾ قُلِ انْظُرُوْا مَاذَا فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ وَمَا تُغْنِي
الْاٰيٰتُ وَالنُّذُرُ عَنْ قَوْمٍ لَّا يُؤْمِنُوْنَ ﴿١٠١﴾ فَهَلْ يَنْتَظِرُوْنَ اِلَّا
مِثْلَ اَيَّامِ الَّذِيْنَ خَلَوْا مِنْ قَبْلِهِمْ ۚ قُلْ فَانْتَظِرُوْٓا اِنِّيْ مَعَكُمْ
مِّنَ الْمُنْتَظِرِيْنَ ﴿١٠٢﴾ ثُمَّ نُنَجِّيْ رُسُلَنَا وَالَّذِيْنَ اٰمَنُوْا كَذٰلِكَ ۚ
حَقًّا عَلَيْنَا نُنْجِ الْمُؤْمِنِيْنَ ﴿١٠٣﴾ قُلْ يٰٓاَيُّهَا النَّاسُ اِنْ كُنْتُمْ فِيْ
شَكٍّ مِّنْ دِيْنِيْ فَلَآ اَعْبُدُ الَّذِيْنَ تَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ
وَلٰكِنْ اَعْبُدُ اللّٰهَ الَّذِيْ يَتَوَفّٰىكُمْ ۚ وَاُمِرْتُ اَنْ اَكُوْنَ مِنَ
الْمُؤْمِنِيْنَ ﴿١٠٤﴾ وَاَنْ اَقِمْ وَجْهَكَ لِلدِّيْنِ حَنِيْفًا ۚ وَلَا تَكُوْنَنَّ
مِنَ الْمُشْرِكِيْنَ ﴿١٠٥﴾ وَلَا تَدْعُ مِنْ دُوْنِ اللّٰهِ مَا لَا يَنْفَعُكَ وَ
لَا يَضُرُّكَ ۚ فَاِنْ فَعَلْتَ فَاِنَّكَ اِذًا مِّنَ الظّٰلِمِيْنَ ﴿١٠٦﴾

منزل ٣

98. యూనుసు జాతికి తప్ప నితర పురవాసులు విశ్వసించిన పిదప వారి విశ్వాసము వారికి నెందులకును లాభకరము కాలేదు. యూనుసు జనులు విశ్వసింపఁగా అవమానకరమైన బాధను ఇహలోక జీవనమందు వారి నుండి తొలఁగించితిమి. ఒక నియమిత కాలము వఱకు వారికి లాభములు కల్గించితిమి. 99. నీ ప్రభువు కోరినచో భూమియందలి సర్వజనులు విశ్వసించి యుందురు. ఇఁక ప్రజలు విశ్వసింపవలెనని నీవు వారిని బలవంతపెట్టుదువా! 100. దేవుని సెలవు లేక ఎవఁడును విశ్వసింపడు. యోచింపనివారిపై అపవిత్రతను పడవేయుచున్నాడు. 101. ఆకాశములందును భూమియందును ఏమేమియున్నవో చూడుఁడు. అని పలుకుము. విశ్వసింపని జనులకు సూచనలును, భయపెట్టువారును పనికిరారు. 102. కావున తమకు పూర్వము గడచినవారికి వచ్చినట్టి దినములు తమకును రావలెననియే వారు వేచియున్నారు. కావున "మీరు వేచియుండుఁడు. నేనును మీతోఁగూడ వేచియుందును' అని ఓ ప్రవక్తా! పలుకుము. 103. ఆ పిదప మేము మా ప్రవక్తలను, విశ్వసించిన వారిని రక్షించుచున్నాము. ఇటులే విశ్వాసులను రక్షించుట మా బాధ్యతయై యున్నది. 104. ఓ జనులారా! నా మతమును గూర్చి మీకు సందేహమున్నచో, దేవుని వదలి మీరు ఆరాధించు నట్టి వారిని నేను ఆరాధింపను. కాని ఎవఁడు మీ ప్రాణములను తీయుచున్నాఁడో అట్టి దేవునిని నేను ఆరాధించుచున్నాను. నేను విశ్వాసులతో నుండవలెనని నాకు సెలవైనది. 105. నిశ్చలభక్తియుతుఁడవై మతమున స్థిరముగ నుండుము అనియు, పెక్కు దైవారాధకులతో చేరి యుండకుము అనియు, 106. దేవుని వదలి, నీకు మేలును కీడును చేయలేని వానిని ప్రార్థింపకుము. అట్లు చేసితివేని నీవు దుర్మార్గులతో చేరిపోవుదువు అనియు,

107. వఇన్-యమ్-సస్-కల్లాహు-బి-జుర్రిన్-ఫలా-కాషిఫ-లహూ-ఇల్లా-హువ-వఇన్-యురిద్క-బి-ఖై-రిన్-ఫలా-రాద్ద-లి-ఫజ్-లిహీ-యుసీబు-బిహీ-మన్-యషాఉ-మిన్-ఇబాదిహీ-వ-హువల్-గఫూరుర్-రహీమ్. 108. ఖుల్-యా-అయ్యుహన్-నాసు-ఖద్-జాఅ-కుముల్-హఖ్ఖు-మిర రబ్బికుమ్-ఫ-మనిహ్-తదా-ఫ-ఇన్నమా-యహ్-తదీ-లినఫ్-సిహీ-వమన్-జల్ల-ఫఇన్న-మా-య-జిల్లు-అలైహా-వ-మా-అనా-అలైకుమ్-బి-వకీల్. 109. వత్-తబిఅ్-మాయూహా-ఇలైక-వస్-బిర్-హత్తా-యహ్-కు-మల్లాహు-వహువ-ఖైరుల్-హాకిమీన్.



وَاِنْ يَّمْسَسْكَ اللّٰهُ بِضُرٍّ فَلَا كَاشِفَ لَهٗٓ اِلَّا هُوَ وَاِنْ يُّرِدْكَ
بِخَيْرٍ فَلَا رَآدَّ لِفَضْلِهٖ يُصِيْبُ بِهٖ مَنْ يَّشَآءُ مِنْ عِبَادِهٖ وَهُوَ
الْغَفُوْرُ الرَّحِيْمُ ﴿١٠٧﴾ قُلْ يٰٓاَيُّهَا النَّاسُ قَدْ جَآءَكُمُ الْحَقُّ مِنْ
رَّبِّكُمْ فَمَنِ اهْتَدٰى فَاِنَّمَا يَهْتَدِيْ لِنَفْسِهٖ وَمَنْ ضَلَّ فَاِنَّمَا
يَضِلُّ عَلَيْهَا وَمَآ اَنَا عَلَيْكُمْ بِوَكِيْلٍ ﴿١٠٨﴾ وَاتَّبِعْ مَا يُوْحٰٓى
اِلَيْكَ وَاصْبِرْ حَتّٰى يَحْكُمَ اللّٰهُ وَهُوَ خَيْرُ الْحٰكِمِيْنَ ﴿١٠٩﴾

107. దేవుడు నీకు కష్టము గలిగించినచో అతఁడు తప్ప మఱెవఁడును దానిని తొలఁగించువాఁడు లేఁడు. దేవుఁడు నీకు మేలు చేయదలఁచినచో ఆతని యనుగ్రహమును ఎవరును ఆఁపలేరు. తాను కోరిన తన భక్తులకు మేలు గలిగించును. అతఁడే క్షమించువాఁడు దయాళువు అనియు, నాకు సెలవవైనది అని ఓ ప్రవక్త! పలుకుము. 108. "ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీయొద్దకు సత్యము వచ్చి యున్నది. ఇఁక ఎవఁడు సన్మార్గమునకు వచ్చునో అతఁడు తన మేలుకొఱకే సన్మార్గము వహించును. మఱెవఁడు దుర్మార్గుఁడగునో వాఁడు తన కీడు కొఱకే దుర్మార్గుఁడగును. నేను మీ బాధ్యత వహించువాఁడను కాను" అని ఓ ప్రవక్త! పలుకుము. 109. నీ యొద్దకు వచ్చు సందేశము ననుసరింపుము. దేవుఁడు తీర్పు చేయునంత వఱకు నీవు సహించి యుండుము. అతఁడే సరియైన తీర్పు చేయువాఁడు.